1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శనివారం | డిసెంబర్16,2023 | www.navatelangana.com

సాగునీటి ప్రాజెక్టుల పై చర్చ

- హాజరైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



డా బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నల్గొండ, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడారు.

ఎమ్మెల్యే కుంభంను కలిసిన దిల్ రాజు కుమార్తె,అల్లుడు

నవతెలంగాణ -భువనగిరి రూరల్



టాలీవుడ్ సినీ నిర్మాత దిల్ రాజు కుమార్తె,అల్లుడు శుక్రవారం ఉదయం భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వారు శుభాకాంక్షలు తెలిపారు.

వామ్మో..చలి



- వణకి పోతున్న ప్రజలు
- రోజు రోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, చిన్నారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

చలికాలం వణుకు పుట్టిస్తోంది. డిసెంబర్ రెండో వారంలోనే చలి తీవ్రత తీవ్రంగా పెరగడంతో వృద్ధులు చిన్నారులు సామాన్య ప్రజలు గజగజలాడిపోతున్నారు. రోజు రోజుకు కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గిపోతున్నడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి చలి తీవ్రత మొదలవుతుంది తెల్లవారుజామున 9 గంటల వరకు చలి కాస్తూనే ఉంది. తెల్లవారుజామున ఉదయం 7 గంటల వరకు మంచు కురుస్తుండడంతో ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. సాయంత్రం ఏడు గంటల తర్వాత చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల వాణిజ్య సముదాయాలు కార్యాలయాలు మూతబడి పోతున్నాయి. ఏడు గంటలకే రోడ్లన్నీ నిర్మానుసారంగా మారిపోతున్నాయి. ఉదయం 10 తర్వాత దుకాణాలు తెరుస్తున్నారు. ప్రధానంగా విద్యార్థులు ఉదయం సాయంత్రం వేళలో టూషన్ వెళ్లేందుకు విద్యాసంస్థలకు వెళ్లేందుకు చలిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా వృద్ధులు శ్వాసకోశ వ్యాధిగ్రస్తులు ఇంట్లో నుంచి బయటకు రావడం లేదు. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురిసిన వర్షాలతో అప్పటినుంచే చలి తీవ్రత పెరుగుతూ వస్తుంది. ఇప్పుడే ఈ విధంగా ఉంటే జనవరిలో చలి ఏ విధంగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చలి నుండి కాపాడుకునేందుకు చిన్నారులు వృద్ధులు మహిళలు స్వెటర్లు వేసుకుంటున్నారు. వేడినీళ్లను అధికంగా ఉపయోగిస్తూ ఉపశమనం పొందుతున్నారు.

పది రోజులుగా నమోదైన ఉష్ణోగ్రతలు

తేదీ.	గరిష్టం	కనిష్టం
7-12-2023	28.5	20.0
8-12-2023	30.0	19.0
9-12-2023	30.5	18.4
10-12-2023	30.0	18.0
11-12-2023	29.5	17.8
12-12-2023	29.0	17.4
13-12-2023	29.0	17.0
14-12-2023	28.5	16.4
15-12-2023	28.0	16.2

పాల సంఘం చైర్మెన్ నుండి ప్రభుత్వ విప్ వరకు

కొనసాగుతున్న బీర్ల ప్రస్థానం

- ముక్కుసూటితనమే ఆయన నైజం

నవతెలంగాణ- యాదగిరిగుట్ట



మొదట తన స్వగ్రామం సైదాపురం పాల సంఘం (నార్మక్స్)చైర్మెన్‌గా ఎన్నికైన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రస్థానం ఇప్పుడు అసెంబ్లీలో ప్రభుత్వ విప్ వరకు కొనసాగుతుంది. ముక్కు సుటి తనమే ఆయన ఎదుగుదలకు కారణమని కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు చెబుతుంటారు.పాల సంఘం చైర్మెన్ నుండి ఆ గ్రామ సర్పంచ్‌గా, గుట్ట ఎంపీటీసీగా ఆయన ప్రజలకు సేవలు అందించారు.2018 నుండి ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా ఉంటూ బీర్ల ఫౌండేషన్‌తో నియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛంద సేవలు చేపట్టారు. ఆయన సేవలను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం ఆలేరు అసెంబ్లీ సీటు కేటాయించింది. బీసీ వర్గాలతో పాటు గొల్ల కురుమల మద్దతుతో ఐలయ్య భారీ మెజార్టీతో ఎమ్మెల్యే గా గెలుపొందారు. రాష్ట్రవ్యాప్తంగా ఆ సామాజిక వర్గం ప్రతినిధిగా అసెంబ్లీలో గొంతు వినిపించేందుకు అవకాశం దక్కింది. గొల్ల కుర్మల ప్రతినిధిగా మంత్రి పదవి వస్తుందని ఆశ ఉన్నా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్ అధిష్టానం బీర్ల ఐలయ్యకు విప్ గా ఆకాశం కల్పించింది. ఏదేమైనా ఉమ్మడి జిల్లాలో కొమ్ము పాపయ్య తర్వాత కెబినేట్ హోదా బీర్ల ఐలయ్యకే దక్కడంతో గొల్ల కురుమ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

డీలక్స్ బస్సులు ఆపాలని రాస్తారోకో

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో డీలక్స్ బస్సు లాపాలని కోరుతూ బైపాస్ జాతీయ రహదారిలో శుక్రవారం అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిలపక్ష కన్వీనర్ పసుపునూరు వీరేశం మాట్లాడుతూ గతంలో 2018లో డీలక్స్ బస్సులు ఆపాలని కోరుతూ అనేక ఉద్యమాలు నిర్వహించి, వరంగల్ ఆర్టీసీ రీజియన్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఆర్టీసీ అధికారులు 40 డీలక్స్ బస్సులు ఆపుతామని రాతపూర్వకంగా హామీ ఇచ్చారన్నారు. అధికారుల హామీ ఇచ్చినప్పటికీ డీలక్స్ బస్సులు ఆలేరు పట్టణంలోకి రాకుండా బైపాస్ నుండి వెళ్తున్నాయన్నారు. బైపాస్ గుండా బస్సులు వెళ్తుండడంతో భువనగిరి, ఆలేరు , జనగాం పట్టణాలకు చెందిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే సూపర్ లగ్జరీ బస్సులు ఆలేరు పట్టణంలో ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ తో కన్వీనర్లు మొరిగాడి చంద్రశేఖర్ , ఎండి సలీం ,ఆర్ జనార్ధన్, చక్క వెంకటేష్, కమిడి ఉప్పలయ్య, బింగి నరసింహులు,కల్లెపు అడవయ్య, చోల్లేటి రాజేశ్వర్, చోల్లేటి ప్రకాష్,బెటి లక్ష్మణ్,బాంబే రవి,చంద్రమౌళి,బాంబే రవిఅఖిలపక్ష కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఏకగ్రీవం.. ఏం లాభం..!

- పంచాయతీ నజరానా ఇప్పట్లో అందేనా..?
- మరో 45 రోజుల్లో ముగుస్తున్న పంచాయతీల గడువు
- రావాల్సిన నిధులు రూ.22.40 కోట్లు
- ఉమ్మడి జిల్లాలో 244 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం

ఏకగ్రీవ గ్రామపంచాయతీ పాలకవర్గాలకు ఎదురుచూపులే మిగిలాయి. ప్రోత్సాహక నిధులు అభివృద్ధికి దోహదపడుతాయని భావించి గత ఎన్నికల్లో గ్రామపంచాయతీ పాలకవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటివరకు ఆ ఊసే లేకపోవడంతో నిరాశే మిగిలింది. మరో 45 రోజులు గడిస్తే పాలకవర్గాల పదవీకాలం కూడా ముగిసిపోనుంది. ఏకగ్రీవం చేసుకున్న పాలకవర్గాలు తమ హయాంలో కొంత పనులు చేసే అవకాశం కూడా కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ -నల్లగొండ టౌన్

గ్రామ పంచాయతీ ఎన్నికల ముందు ఏకగ్రీవాల కోసం ప్రభుత్వం హడావుడి చేసిన ప్రోత్సాహక నిధులు మాత్రం అందించకపోవడంపై ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. ప్రభుత్వం కనీసం నిధులు ఇస్తుందా లేదా అనే విషయమై కూడా స్పష్టత లేకుండానే ఐదేళ్లు గడిచిపోనున్నాయి. జిల్లాలో ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీల్లోని సర్పంచులు, వార్డు సభ్యులకు ఉప ఎన్నికలు కూడా నిర్వహించలేకపోయారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు రూ.10లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులు ఇస్తామని ప్రకటించారు. ప్రస్తుతం ఆర్థిక సంఘం నిధులు, నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పల్లెల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఏదో సమయంలో నిధులు విడుదలవుతాయని ఏకగ్రీవపంచాయతీ పాలకవర్గాలు దాదాపు మూడు నెలలు తక్కువ ఐదేళ్లుగా ఎదురు చూస్తునే ఉన్నాయి. పంచాయతీల నిధులు సరిపోక నిర్వహణ వ్యయంతో సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి జమ కానుండడంతో సర్పంచలకు కొంత ఊరట కలగనుంది. శాసనసభ ఎన్నికల సమయంలోనైనా ప్రోత్సాహక నిధులు విడుదల అవుతాయనే ఆశ మాత్రం ఏకగ్రీవ సర్పంచుల్లో మిగిలి ఉంది. 2019లో జరిగిన స్థానికసంస్థల ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 1,740 పంచాయతీలకు 244 చోట్ల పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందుకు వాటికి రూ.22.40 కోట్ల ప్రోత్సాహక నిధులు మంజూరు చేయాల్సి ఉండగా, నేటికీ అందకపోవడంతో పాలకవర్గం ఏ అభివృద్ధి పనులు చేయలేకపోతోంది. నల్లగొండ జిల్లాలో84 సూర్యాపేట జిల్లాలో94 యాదాద్రి జిల్లాలో46 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. గతంలో గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహం కింద ప్రభుత్వం రూ. 7 లక్షలు అందజేస్తే దీనిని తెలంగాణ ప్రభుత్వం రూ.10లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి అదనంగా ఎమ్మెల్యే నిధులు కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నిధుల కేటాయింపులు కొంత మేరకు ఆవాజనకంగానే ఉన్నా10 లక్షల ప్రోత్సాహం కోసం ఎదురు చూడక తప్పడం లేదు.అప్పటి పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ గ్రామాల అభివృద్ధికి సంబంధించి వివిధ శాఖల నుంచి భారీగా నిధులను విడుదల చేయించారు. నియోజకవర్గంలో బ్రిడ్జిలు, రోడ్లు, సెంట్రల్ లైటింగ్ వంటివే కాకుండా పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కానీ గ్రామాల్లో ట్రాక్టర్ల బకాయిల చెల్లింపులతో పాటు స్థానిక అభివృద్ధి పనులకు మాత్రం సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు రాకపోవడంతో సర్పంచులు ఆందోళనలు చేశారు. ఇప్పటికైనా నిధులు విడుదల చేస్తే రెండు నెలల్లో పనులు చేసిన వాళ్లమవుతామని సర్పంచులు భావిస్తున్నారు.

సొసైటీల బలోపేతానికి కృషి

- జిల్లాను పాల ఉత్పత్తులలో ముందుంచాలి
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఉన్న సొసైటీల బలోపేతానికి సంబంధిత అధికారులు ప్రత్యేక కృషి చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో మొదటిసారిగా ప్రభుత్వం జిల్లా కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కమిటీ ఏర్పాటు సందర్భంగా సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంకతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు.గ్రామీణస్థాయిలో సొసైటీలు, కో అపరేటివ్ మూమెంట్స్ బలోపేతం చేయుటకు నియమించిన కమిటీ ప్రత్యేక కృషి చేయాలని సూచించారు.ఈ కమిటీలో చైర్మెన్‌గా కలెక్టర్‌తో పాటు కన్వీనర్ కమ్ సభ్యులు డీసీఓ అలాగే సభ్యులుగా డీఏఓ, డీఏహెచ్ఓ, ఎఫ్‌డీఓ, నాబార్డ్ అధికారులు అలాగే వివిధ డెయిరీ సభ్యులు ఉంటారని తెలిపారు.జిల్లాలో ఉన్న వివిధ సొసైటీలు, కో అపరేటివ్‌పరిధిలో ఉన్న బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు. త్వరలో జిల్లాలోని డెయిరీ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మత్స్యశాఖలో 160 సొసైటీలకుగాను 115 సొసైటీలకు ఎన్నికలు నిర్వహించామన్నారు.మిగిలివున్న సొసైటీలకు ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, అలాగే 24 మంది పర్సనల్ ఇన్‌చార్జిలను నియమించుకోవాలని సూచించారు.పాలఉత్పత్తుల్లో జిల్లాను ముందంజలో ఉంచాలని సూచించారు.ఈ సమావేశంలో డీసీఓ శ్రీధర్, డీఏహెచ్ఓ శ్రీనివాస్, ఎఫ్‌డీఓ రూపేంద్రసింగ్,డీఎం డీసీసీబీ వసంతరావు, వివిధడెయిరీల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

17న జూనియర్ అథ్లెటిక్స్ జిల్లా మీట్

- జాతీయస్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపికలు
- 20న క్రాస్ కంట్రీ సెలెక్షన్స్

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో ఈనెల 17 న జూనియర్ అథ్లెటిక్స్ డిస్ట్రిక్ట్ లెవెల్ మీట్ (14-16 ఏండ్లులోపు) ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నట్టు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కోనేటి గోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 14ఏండ్లలోపు క్రీడాకారులకు ట్రై అథ్లెన్, కిడ్స్ జావెలిన్ 16 ఏడ్లలోపు బాలబాలికలకు 60మీ. 600మీ. హై జంప్, షాట్ పుట్, జావెలిన్ , పెంటఅథ్లెన్ మొదలగు అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. మొదటి మూడు స్థానాలు సాధించిన విజేతలకు మెడల్స్ , మెరిట్ సర్టిఫికెట్స్ అందజేస్తమని పేర్కొన్నారు. ఈ ఎంపికలు పూర్తిగా రాష్ట్ర స్థాయి ప్రమాణాల ఆధారంగానే ఉంటాయని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఫిబ్రవరి 2024 గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్టు పేర్కొన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు 14 ఏండ్లు లోపు వారు 16 జనవరి 2010 నుండి 15 జనవరి 2012, మధ్యన జన్మించిన వారు, 16 ఏండ్ల లోపు వారు 16 జనవరి 2008 నుండి 15 జనవరి 2010 మధ్యన జన్మించిన వారై ఉండాలని పేర్కొన్నారు. పాల్గొనే క్రీడాకారులు ఒరిజినల్ వయస్సు ధ్రువీకరణ పత్రం, ఒరిజినల్ ఎస్ఎస్సి మెమో, తహసిల్దార్ ధ్రువీకరించిన జనన ధ్రువపత్రంతీసుకొని ఉదయం 9:00 కు కార్యనిర్వాహక కార్యదర్శులు అంబోజు అనిల్ కుమార్, ఎర్ర యాదగిరిలకు రిపోర్ట్ చేయగలరని కోరారు. ఇతర వివరాల కోసం 9949271718 ని సంప్రదించాలని పేర్కొన్నారు.

క్రాస్ కంట్రీ ఎంపికలు

ఈనెల 20న భువనగిరి చెరువు కట్టపై క్రాస్ కంట్రీ ఎంపికలు ఉదయం 8 గంటలకు ప్రారంభం అగును క్రీడాకారులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.పురుషులకు , మహిళలకు 10కీ.మీ, 15 జనవరి 2004 ముందు జన్మించిన వారు 20 ఏండ్లలోపు ,బాలురు ఎనిమిది కిలోమీటర్లు బాలికలు ఆరు కిలోమీటర్లు 16 జనవరి 24 15 జనవరి 2006ల మధ్యలో జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు. 18 లోపు బాలురకు 6కి.మి,18 ఏండ్ల బాలికలకు కిలోమీటర్లు 16 జనవరి 2006,15 ఏండ్ల జనవరి 2008 మధ్య జన్మించిన వారు, 16 ఏండ్ల బాల బాలికలకు రెండు కిలోమీటర్లు 16 జనవరి 2008 15 1 2010 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అథ్లెటిక్స్ ను ఈనెల 23న కామారెడ్డి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపిక చేయనున్నట్టు పేర్కొన్నారు.



కబ్జాకు గురైన ఊరచెర్వు పరిశీలన

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామ ఊర చెరువు సుమారు రెండెకరాలభూమిని కొందరు ఆక్రమణ చేయగా పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన చెరువు సొసైటీ సభ్యులు గతంలో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.ఆక్రమణ గురైన చెరువు భూముల స్థల పరిశీలన కోసం నీటిపారుదల డీఈఈ అమరేందర్ శుక్రవారం పెంచికల్‌దిన్న గ్రామ ఊరచెర్వును, కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరచెర్వు కబ్జాకు పాల్పడుతున్న వారిపట్ల కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.వీరి వెంట ఎన్నెస్పీఏఈఈ రాజేశ్వరి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాము, లష్కర్, రాచూరి నగేశ్, టీడీపీ మండలఅధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య, సొసైటీ సభ్యులు సిరికొండ నాగయ్య, యడవల్లి వెంకటకృష, యాగాని వెంకటరమణ పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు లబ్దిదారులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, ఆర్ఐ సుధాకర్‌రావు, మున్సిపల్ వైస చైర్మెన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కౌన్సిలర్లు దండ హిమబిందు అరుణ్‌కుమార్, కోరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మీ, బండమీది మల్లేశ్, ఆలె నాగరాజు, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, సుల్తాన్ రాజు, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, అంతటి విజయలక్ష్మీ బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ లక్కారంలో మోడల్ స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ దేవేందర్ శుక్రవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.దేవేందర్ మాట్లాడుతూ ఆన్లైన్లో జరుగుతున్న మోసాలపై డయల్ 100,షీ టీం,1930 లపై ఎలా ఫిర్యాదు చేయాలో పిల్లలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్క విద్యార్థి సైబర్ నేరాలకు పాల్పడకుండా మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు.ప్రతిది సోషల్ మీడియాలో వచ్చే వాటికి నమ్మి మోసపోవద్దని ఇన్స్పెక్టర్ ఎస్.దేవేందర్ పాఠశాల విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమం లో మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు దీప,షీ టీం ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు.

బాలిక, శిశు సాధికారిక క్లబ్బులు ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ హనుమంతు కె .జెండగే

నవతెలంగాణ -భువనగిరిరూరల్



బాలికా శిశు సాధికారత క్లబ్బుల ఏర్పాటుతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే అధికారులకు సూచించారు.శుక్రవారం అయన సంబంధిత అధికారులతో సమావేశమై బాలిక శిశు సాధికారత క్లబ్బుల ఏర్పాటు, కార్యక్రమాలపై సమీక్షిస్తూ జిల్లాలో 100 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా విద్యాలయాలు, మోడల్ పాఠశాలల్లో బాలికా శిశు సాధికారత క్లబ్బులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక సాధికారత క్లబ్బులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చైర్మన్ గా, మహిళా టీచర్ గర్ల్ చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్ గా ఉంటారని, 10 నుండి 12 మంది బాలికలు మెంబర్స్ గా ఉంటారని, ఒక డాక్టర్, ఒక మహిళా కానిస్టేబుల్ లేదా షీ టీం ఉంటారని తెలిపారు. ప్రతినెలా ఒక సమావేశం ఏర్పాటు చేసి ఇబ్బందికర పిల్లల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడం, వారికి ఇబ్బందికరమైన పరిస్థితులు రాకుండా అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల వివరించాలని, బాలికలకు ఏర్పడే సమస్యల పట్ల ఎవరిని సంప్రదించాలనే విషయంపై అవగాహన కలిగించాలని తెలియజేస్తూ జెండర్, జీవన నైపుణ్యాల పట్ల అవగాహన కలిగించాడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రతి పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ తెలిసేలా ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి అన్నపూర్ణ, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ నిర్మల జ్యోతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మెగా లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ఈనెల 30న కోర్టు హాలులో జరిగే మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని అదనపు జిల్లా న్యాయమూర్తి అమరావతి అన్నారు. శుక్రవారం కోర్టుహాలులో ఆమె విలేకర్లతో మాట్లాడారు.జిల్లా కోర్టు, జూనియర్ సివిల్ కోర్టు సీనియర్ సివిల్ కోర్టులో మొత్తం 9345 క్రిమినల్ కేసులు, 3495 సివిల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ కేసుల పరిష్కారానికి న్యాయవాదులతో పాటు కక్షిదారులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని పరిష్కరించుకోవాలన్నారు. లోక్‌అదాలత్‌లో సమయం వృథా కాదని, త్వరితగతిన పరిష్కరిస్తాం లభిస్తుందన్నారు. కక్షిదారులకు ఫీజు కూడా ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ శ్యాంకుమార్, జూనియర్ సివిల్‌జడ్జి మారుతిప్రసాద్ ,న్యాయ వాదులు నాగేశ్వర్‌రావు, కాల్వ శ్రీనివాసరావు, అంబర్ శ్రీనివాస్‌రెడ్డి,రామలక్ష్మారెడ్డి,నగేష్,ఎమ్మెస రాఘవరావు, కోలా రమాదేవి ,సుంకర ప్రదీప్తిరేణుకాదేవి, నాగార్జున, రమణారెడ్డి, నట్టే సత్యనారాయణ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | డిసెంబర్ 16, 2023 | www.navatelangana.com

'సంపదవనాలను సంరక్షించుకోవాలి'

నవతెలంగాణ-మునగాల

హరితహారంలో భాగంగా గ్రామాల్లో చేపట్టిన సంపదవనాలను సంరక్షించుకోవాలని ఎంపీపీ ఎలక బిందునరేందర్‌రెడ్డి సూచించారు.శుక్రవారం మండలంలోని కృష్ణానగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన సంపదవనాలను ఆమె సందర్శించి మాట్లాడారు.నాటిన ప్రతి మొక్కనూ బతికించే విధంగా శ్రద్ధ వహించాలన్నారు. మొక్కలపోషణలో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని హెచ్చరించారు.సకాలంలో నీరందించి అవి ఎండిపోకుండా చూడాలని సూచించారు. పచ్చదనం మన ప్రగతికి సంకేతమని తెలిపారు. చెట్లు నేలపటుత్వాన్ని, భూసారాన్ని కాపాడుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-చివ్వెంల

కోదాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 14న నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీలలో 14 ఏండ్ల బాలుర విభాగంలో బి.అజిత్(8వతరగతి), పి.అభినయ్‌కుమార్(8వ తరగతి),17 ఏండ్ల బాలుర విభాగంలో బి.తేజ్‌కుమార్(10వతరగతి), జి.వినయ్(10వ తరగతి) ఉత్తమ ప్రతిభకనబరిచి ఈనెల17 నుంచి మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ విద్యార్థులను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల,చివ్వెంల ప్రిన్సిపాల్ బి.యాదయ్య, వైస్‌ప్రిన్సి పాల్ ఎం.సుజాత, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్‌కె.రహీం, డి.బాలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



అభివృద్ధికి జై కొట్టిన పట్టణ ప్రజలు

జగదీశ్‌రెడ్డి వెంట కట్టప్పలు..?

- వెన్నుపోటు పొడిచిన కొంతమంది కౌన్సిలర్లు
- ఓట్లు వేసి రక్షించిన ప్రజలు

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట నియోజక వర్గ ప్రజలు అభివృద్ధికి జై కొట్టి మరోమారు బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకున్న విషయం తెల్సిందే.కాగా నియోజకవర్గంలో దాదాపుగా రూ.7500 కోట్లతో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో ప్రజలో అభిమానాన్ని పొందారు.మూడుదఫాలుగా 2014, 2018,2023లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పట్టణ ప్రజల ఓట్లే ఆయన్ని రక్షిస్తూ వస్తున్నాయి. నియోజకవర్గంలోని సూర్యాపేట రూరల్, చివ్వెంల,పెన్‌పహాడ్, ఆత్మకూరుఎస్ మండలాల ఓట్ల లెక్కింపులో ఎదురీత వచ్చిన మూడు దఫాలుగా జరిగిన ఎన్నికల్లో కడ వరకు మాత్రం టౌన్ ఓట్లే జగదీశ్‌రెడ్డి విజయానికి బాటలు వేస్తు వస్తున్నాయి.నియోజకవర్గంలో నాయకత్వం, ప్రజాప్రతినిధులు బలంగా ఉండడం, ఇతర పార్టీలకు చెందిన వారు కూడా బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు తనకు కలిసొచ్చే అంశంగా ఆయన భావించారు. కానీ ఇక్కడే ఆయనకు గట్టిదెబ్బ తగిలింది.కొన్ని రోజుల నుండి డబ్బు కోసం ఆశగా ఎదురు చూసిన కొంతమంది కట్టప్పలుగా మారారు. ఎన్నికలను ఆసరాగా తీసుకున్న కొంతమంది కౌన్సిలర్లు,గ్రామాల్లో కొందరు ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో ఆయనకు వెన్నుపోటు పొడిచినట్టుగా గుర్తించారు. అయినప్పటికీ అభివృద్ధి అస్త్రమే తనను గెలిపిస్తుందని 25 వేలకు పైగా మెజార్టీ వస్తుందని ఆయన చెప్పుకుంటూ వచ్చారు. కానీ అందుకు విరుద్ధంగా మెజారిటీ తగ్గడంతో ఆయన ఖంగుతిన్నారు.ఈ క్రమంలో ఎక్కడ లోపం జరిగిందనే దానిపై ఆయన పోస్టుమార్టం నిర్వహించినట్టు తెలిసింది.ఈ క్రమంలోనే నియోజకవర్గంలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తే.... పట్టణంలో బీఆర్ఎస్‌కు 22116 ఓట్లు రాగా 2018 లో 20152 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 17955 రాగా 2018లో 15399 బీజేపీకి16071 రాగా 2018 లో 14183 వచ్చాయి.ఇక బీఎస్పీకి 4190 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా సూర్యాపేట మండలం లో బీఆర్ఎస్‌కు 14222,(2018-13 343) కాంగ్రెస్‌కు 12983,(2018-13829) బీజేపీకి 5915,(2018-44 47),బీఎస్పీకి 4190 ఓట్లు వచ్చాయి.పెన్‌పహాడ్ మండలంలో బీఆర్ఎస్‌కు 11228,(2018-10814), కాంగ్రెస్‌కు10567,(2018-9624)బీజేపీకి 4705,(2018-52 48),బీఎస్పీకి 2293 ఓట్లు వచ్చాయి. చివ్వెంల మండలంలో బీఆర్ఎస్‌కు 13876, (2018- 11 439) కాంగ్రెస్‌కు 13339,(2018 -11 782) బీజేపీకి 6095,(2018- 68 53),బీఎస్పీకి 2235 ఓట్లు వచ్చాయి.ఆత్మకూరుఎస్ మండలంలో బీఆర్ఎస్‌కు 12991,(2018- 12 202) ఓట్లు రాగా కాంగ్రెస్‌కు13841,(2018- 11440),బీజేపీకి 7286,(2018- 7725), బీఎస్పీకి 2777 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా బీఆర్ఎస్‌కు 710,(2018- 705) కాంగ్రెస్‌కు 1852,(2018-615),బీజేపీకి 335,(2018- 785),బీఎస్పీకి 173 ఓట్లు వచ్చాయి. మొత్తంగా జగదీశ్‌రెడ్డికి 75143 ఓట్లు రాగా (2018- 68 655) కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి 70537,(2018- 62 689),బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావుకు 40407,(2018-39 241),బీఎస్పీ అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్‌కు 13907 ఓట్లు పోలయ్యాయి. ఈ క్రమంలో జగదీశ్‌రెడ్డి 4606 (2018- 59 66) ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. కాగా పట్టణంలో జగదీశ్‌రెడ్డికి 5వేల మెజార్టీ రాగా సూర్యాపేట మండలం లో 1239 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఇక పెన్ పహాడ్ మండలంలో 661,చివ్వెంల మండలంలో 537 మెజార్టీ దామోదర్‌రెడ్డిపై జగదీశ్‌రెడ్డికి వచ్చింది. కాగా ఆత్మకూరుఎస్ మండలంలో దామోదర్‌రెడ్డికి 850 ఓట్ల మెజార్టీ రావడం జరిగింది. 2018 ఎన్నికల కంటే కూడా 6488 వేలకు ఓట్లు పెరిగినప్పటికీ ఆధిక్యం సాధించలేకపోయారు. కాంగ్రెస్ పార్టీ గత 2018 లో చివ్వెంల, సూర్యాపేట మండలంలో ఆధిక్యం సాధించగా ఈసారి సూర్యపేట మండలం లో ఓట్ల శాతం తగ్గింది.అదేవిధంగా చివ్వెంల,పెన్‌పహాడ్, మండలాలలో కాంగ్రెస్ గట్టి పోటీ ఇచ్చింది.గత ఎన్నికల్లో ఆత్మకూరుఎస్‌లో కాంగ్రెస్ గట్టి పోటీ ఇవ్వగా ఈసారి మాత్రం కాంగ్రెస్‌కు 850 లీడ్ వచ్చింది.



అదేవిధంగా దామోదర్‌రెడ్డికి గతంలో పట్టణంలో 15 వేల ఓట్లు రాగా ఈసారి 17955 వేల ఓట్లు వచ్చాయి. అంటే 3 వేల ఓట్లు పెరిగాయి.సంకినేని వెంకటేశ్వరరావుకు మాత్రం గతం కంటే కూడా 1989 ఓట్లు తగ్గాయి.ఈ రకంగా ఓటింగ్ సరళిని పరిశీలిస్తే జగదీశ్‌రెడ్డికి ఓటింగ్ శాతం పెరిగినా కొంతమంది చేయబట్టి మెజార్టీ తగ్గిందనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. ప్రతిరోజు చుట్టూరా చేరి మా మండలంలో మా గ్రామంలో.. వార్డులో అంతా బాగానే ఉందని భారీ మెజార్టీ వస్తుందని భజన చేసుకుంటూ వచ్చారు. కానీ ఎన్నికల ఫలితాలు చూస్తే వారి భజనకు తగ్గట్లుగా ఓట్లు, మెజార్టీ రాలేదు. ప్రధానంగా ప్రజల అభిమానంతో గెలిచిన తనకు మెజార్టీ రాకపోవడం పట్ల కొంత కలత చెందినప్పటికీ కొంతమంది కట్టప్పల తీరు ఆయన్ను తీవ్రంగా బాధించిందని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు.



కేసులు ఎత్తివేయాలని వినతి

నవతెలంగాణ-నాగారం

మండలంలోని ఈటూరు గ్రామానికి చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు పేరాల గోపి తనపై నమోదు చేసిన అక్రమ కేసులన్నింటిని ఎత్తివేయాలని శుక్రవారం జరిగిన ప్రజావాణిలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ తెలంగాణవిద్యార్థి వేదిక పేరుమీద మలిదశ తెలంగాణ ఉద్యమం పాల్గొన్న తనపైన పోలీసులు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయంటూ 2019 లో వివిధ జిల్లాల్లో నమోదు చేసిన కేసుల్లో తన పేరు కూడా చేర్చి కేసు నమోదైందన్నారు.మూడేండ్ల తర్వాత 2022లో అరెస్టు చేసి 7 నెలల పాటు జైలులో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మూడేండ్ల కాలం పాటు నేను పరారీలో ఉన్నట్టుగా పోలీసులు ఆరోపిస్తున్నారు.కానీ నేను ఈ కాలంలో పీజీ పూర్తి చేసి లా విద్యను అభ్యసిస్తున్నట్టు తెలిపారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నాకు భవిష్యత్‌లో పోలీసులు నమోదు చేసిన ఈ అక్రమ కేసులతో ఇబ్బందులు ఉన్నందున ఈ కేసులను ఎత్తివేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

చేయూతపథకం పోలీస్ కుటుంబాలకు అండ

- ఎస్పీ రాహుల్‌హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట

పోలీస్‌శాఖలో సిబ్బంది కోసం అమలుచేస్తున్న చేయూత పథకం వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నదని ఎస్పీ రాహుల్‌హెగ్డే అన్నారు.అనారోగ్యంతో మృతి చెందిన అంజయ్య కుటుంబసభ్యులకు శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో రూ.2లక్షల చెక్కును చేయూత పథకం ద్వారా ఎస్పీ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి ప్రతినెలా విరాళాలు అందిస్తున్న జిల్లా సిబ్బందిని అభినందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్,ఆర్ఎస్సై అశోక్ పాల్గొన్నారు.



వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

- అర్హులైన వారికి సదరం సర్టిఫికెట్స్
- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ నిర్వహించిన కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.వికలాంగులకు ఉద్యోగ అవకాశాలను ప్రభుత్వం సమకూరుస్తుందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.2016లో పార్లమెంట్‌లో వికలాంగుల కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించామన్నారు.త్వరలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పోలీస్, రెవెన్యూ, పంచాయతీ అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులకు ఈ చట్టంపై ప్రత్యేక అవగాహన కల్పిస్తామన్నారు.సాధారణ ఎన్నికలలో వికలాంగుల కోసం సూర్యాపేట జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.జిల్లాలో వికలాంగుల కోసంస్పేట్ ఆక్టివిటీస్ పెట్టడం జరిగిందని, బ్రెయిలీ, సైన్ భాషలలో కూడా వికలాంగులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.ప్రపంచంలో ఎందరో వికలాంగులు సైంటిస్టులు, కవులు ఉన్నారని, లూయి బ్రెయిలీ హెలెన్ కెల్లర్ సూరదాసు వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.మీ సేవలో సదరన్ సర్టిఫికెట్స్ ప్రమోషన్‌పై జరుగుతున్న ఇబ్బందులను అధికారులతో విచారణ జరిపిస్తామని తెలిపారు. జిల్లాలో అర్హులైన వారందరికీ సదరన్ సర్టిఫికెట్స్ ఇవ్వాలన్నారు. సూర్యాపేటలోని డఫ్‌అండ్ డం స్కూల్‌లో నెలకొన్న సమస్యలను వికలాంగ సంక్షేమ సంఘాలు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా మూడు రోజులలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.త్వరలో బ్యాటరీ కలిగిన ట్రైసైకిళ్లు అందజేస్తామని, దానికి సంబంధించిన నివేదికను సమర్పించాలని డీడబ్ల్యూఓ జ్యోతిపద్మకు సూచించారు.అనంతరం వివిధ క్రీడాపోటీల్లో గెలుపొందిన వికలాంగులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ కోటాచలం, డీఎస్పీ నాగభూషణం, ఎస్సీ అభివృద్ధి అధికారి దయానందరాణి, డీసీఎస్‌హెచ్ వెంకటేశ్వర్లు,డీఈఓ అశోక్,వికలాంగుల సంక్షేమ సంఘాల నాయకులు నయిమ్, ఎస్.కె జహీర్‌బాబా, సతీష్, గిద్దె రాజేష్, కె.బాబు, మదనాచారి, శ్రీనివాస్, సోమయ్య, నాగుల్‌మీరా, ప్రసాద్, ఎఫ్‌కె.హరీషా, సుశీల, కృష్ణవేణి, లలిత, పాల్గొన్నారు.



వరికి బదులుగా పప్పు దినుసులు పండిస్తే లాభం

- అగ్రికల్చర్ ఏడీ వాసు

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు వరికి బదులుగా పప్పుదినుసులు పండిస్తే మంచి ఫలితం ఉంటుందని అగ్రికల్చర్ ఏడీ వాసు తెలిపారు. మండలపరిధిలోని గుడిబండ గ్రామం రైతు వేదికలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆయిల్‌పామ్ సాగుపై, వరి నారుమడిపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలో మొక్కజొన్న పంట వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి సూచనలు, సలహాలు చేసి మాట్లాడారు. కార్యక్రమాలు నిర్వహించారు.ఈసారి వర్షపాతం తగ్గిందని, సాగర్ కెనాల్ కూడా రావడం లేదని పేర్కొన్నారు.దీంతో రైతులందరూ వరికి బదులుగా పప్పు ధాన్యాలు అయిన మినుములు, పెసలు, బొబ్బర్లు పండించడం చాలా మంచిదని తెలిపారు. ఈ మూడు పంటలు తక్కువ నీటితో సాగు చేయొచ్చని పేర్కొన్నారు.వరి పంట ఎకరాకు కావాల్సిన నీటిని పప్పుదినుసుల పంటల నాలుగెకరాలకు సరిపోతుందని పేర్కొన్నారు.ఖర్చు కూడా చాలా తక్కువ ఎకరానికి రూ.6 వేలలోపు అవుతందన్నారు. పప్పు దినుసుల పంటలను మిషన్ల ద్వారా కూడా కోయవచ్చన్నారు.దీనికోసం వరుసల్లో విత్తన శుద్ధి చేసి విత్తుకున్నట్టయితే మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. పప్పు దినుసుల మార్పిడి తర్వాత మిగిలిన అవశేషాలు పశువుల మేతకు ఉపయోగపడుతుందని తెలిపారు. పంట చుట్టూ జొన్న లేదా మొక్కజొన్న రెండు వరుసల్లో పప్పుదినుసులు పంటల్లో విత్తుకోవడం ద్వారా రసం పీల్చే పురుగుల నుండి పక్షుల నుండి పంటకు రక్షణ ఉంటుందన్నారు.పురుగుల మందులకు అయ్యే ఖర్చు తగ్గుతుందని తెలిపారు.భూమికి కూడా పంటమార్పిడితో నత్రజని శాతం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పాలెం రజిని,వ్యవసాయ విస్తరణఅధికారులు మహేశ్, సల్మా, గ్రామరైతులు పాల్గొన్నారు.



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, ఎంఏ మజీద్ ,సమ్మెట సుబ్బరాజు, రామరాజు, జంజిరాల సైదులు శుక్రవారం మంత్రి నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా వారు మంత్రిని సన్మానించారు.హుజూర్‌నగర్‌లో ప్రధాన రహదారితో పాటు మిగతా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎమ్మెల్యే మందుల సామేలు గెలుపు కోసం తమ వంతు బాధ్యతగా కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీ నాయకులు దుంపల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శుక్రవారం ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట వాటం నాగరాజు, మహమ్మద్ వాజిద్, మహమ్మద్ శారాజ్, ఎర్రగొళ్ల అనిల్, సాయి రెడ్డి, నజీర్, సైబాస్ ఉన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

- సత్వరమే అనుమతులు ఇవ్వాలి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఎక్కువగా ప్రోత్సహించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంకతో కలిసి మాట్లాడారు. జిల్లా ఏర్పడిన నాటి నుండి టీఎస్‌ఐ పాస్ కింద 20 శాఖలకు సంబంధించి 952 దరఖాస్తులు అందాయని, వాటిలో ఇప్పటివరకు 758 దరఖాస్తులను పరిశీలన తదుపరి 758 దరఖాస్తులకు అనుమతులు ఇచ్చామన్నారు.127 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని మిగిలిన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు.జిల్లాలో ఎక్కువగా రైస్ మిల్లులు, ప్లాస్టిక్, సిమెంట్ ఫ్యాక్టరీస్, సిమెంట్ బ్రిక్స్‌లకు దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. జిల్లాలో లబ్ధిదారులు పారిశ్రామిక కేంద్రాల ఏర్పాటుకు చేసుకున్న దరఖాస్తులను పరిశీలన తదుపరి జాప్యం లేకుండా అనుమతులు ఇవ్వాలని సూచించారు.జిల్లాలో టి.ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ ఆర్థికస్వాలంభన దిశగా పారిశ్రామిక రంగంలో ఎక్కువగా ప్రోత్సహించాలన్నారు.ఈ పథకం ద్వారా ఎస్సీలకు 18 యూనిట్లు, ఎస్టీలకు 131 యూనిట్లు, అలాగే వికలాంగులకు ఒక యూనిట్లకు సంబంధించి ప్రభుత్వ సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందన్నారు.త్వరలో ఔత్సహిక పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో జీఎంపరిశ్రమల తిరుపతయ్య, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, పొల్యూషన్ బోర్డ్ ఏఈ శంకర్‌బాబు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





బాల్యమిత్రుల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని లింగాల గ్రామనికి చెందిన మామిడి కృష్ణయ్య ఇటీవల కరెంట్ షాక్‌తో మరణించగా ఆయన భార్య ఆదిలక్ష్మీ కుమారుడు గణేష్ కూతురు నిహారికలకు కృష్ణయ్య బాల్య స్నేహితులు,పదో తరగతి మిత్రులు అందరూ కలిసి రూ.50 వేల ఆర్థికసాయం చేసి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా కృష్ణయ్య కుటుంబసభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లేపల్లి దుర్గారావు, వీరమల్ల సైదులు, పిన్నని ప్రవీన్, రణపంగసైదులు, బొల్లం నాగరాజు, రణపంగనర్సయ్య, జూకూరి కిరణ్, మల్లేపల్లి చంద్రశేఖర్, చల్ల వెంకటేశ్వర్లు, రణపంగమధు, మేకలసైదులు, బొల్లంనగేష్, ఉస్మాన్, తోటి మిత్రులు పాల్గొన్నారు.

మందుల సామేలుకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి

శాసనసభ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి పోటీ చేసి ఎన్నికల్లో గెలిచిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గెలుపు కోసం తమ వంతు బాధ్యతగా కృషి చేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ, రాష్ట్ర జిల్లా కమిటీ బాధ్యులు అందరూ కలిసి ఉదయం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువాతో సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్, విహెచ్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గద్దం ఖాశీం,ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు, ఎమ్మార్పీఎస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి బాలయ్య, కో ఇన్‌చార్జి చెడుపాక గంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పాల్వాయి పరుశరాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండగడుపుల శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి పడిశాల ప్రశాంత్,తిరుమలగిరి మండలశాఖ అధ్యక్షులు ఇటుకల చిరంజీవి,అర్వపల్లి మండల శాఖ అధ్యక్షులు కూరెల్ల శ్రీరాములు, మోత్కూరు మండల శాఖ అధ్యక్షులుగంగాధర పరుశరాములు,నూతనకల్ మండల కమిటీ నాయకులు పాల్వాయి వెంకన్న, మద్దిరాల మండల కమిటీ నాయకులు భాను ప్రకాష్,తుంగతుర్తి మండల కమిటీ నాయకులు.శాలిగౌరారం మండలనాయకులు ఐలపాక అనిల్, ధర్మారపు రామచంద్రు, గుమ్మడవెల్లి గిరిబాబు,కందుకూరి చంద్రం, కందుకూరి మహేష్, కందుకూరి రవి, బోడసోమన్న, పోతరాజు భాస్కర్, చెరుకు అల్లయ్య, కురెళ్ళ రమేశ్, మల్లెపాక శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా అధ్యక్షునిగా నాగమల్లుయాదవ్

నవతెలంగాణ-తుంగతుర్తి

యాదవ రాజ్యాధికార సాధన సమితి జిల్లా అధ్యక్షునిగా ఉప్పుల నాగమల్లుయాదవ్ ఎన్నికయ్యారు.శుక్రవారం తుంగతుర్తి మండలకేంద్రంలో నాగమల్లుయాదవ్‌కు ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బడుగులనాగార్జున యాదవ్ ఎన్నికైన పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు నాగమల్లయ్యయాదవ్ మాట్లాడుతూ జిల్లాలో యాదవసంఘం బలోపేతం కోసం, యాదవుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన బడుగుల నాగార్జునయాదవ్‌తో పాటు రాష్ట్ర కమిటీసభ్యులకు, యాదవసోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్నెబోయిన మహేష్‌యాదవ్, ఉప్పులరంగయ్య, ఉప్పులలింగయ్య, సోమయ్య, బోయినిగణేష్,గుండాల సందీప్, జటంగిమధు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | డిసెంబర్ 16, 2023 | www.navatelangana.com

మురుగు కాలువ పనులను పరిశీలించిన కౌన్సిలర్

నవతెలంగాణ - భువనగిరి



పట్టణంలోని 8వవార్డు జంకానగూడెం వసంతర థియేటర్ వెనక పెద్ద మురుగు కాలువల పనులను కౌన్సిలర్ పంగ రెక్కల స్వామి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షపు నీరు అధికంగా వచ్చి ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. కో ఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్, కాంట్రాక్టర్ రాము వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ -తుర్కపల్లి



మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన తోకల నరసయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించడంతో అతని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యాన్ని పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వంగ రాజి రెడ్డి అయినాల చైతన్య మహేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు రంగ నారాయణరెడ్డి జిల్లా నాయకుడు వెంకటేష్ కనకరాజు దయాకర్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి వార్డు నెంబర్ మాదాపురం శంకరయ్య ఆరే నరసింహులు మల్లేశం సాయి రమేష్ నూకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతోనే..
ఆలేరు అభివృద్ధి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తోనే ఆలేరు నియోజకవర్గం పరిసర మండలాలు ప్రాంత గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నియోజకవర్గ ప్రజలు విశ్వసిస్తున్నారు. అందుకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ఆలేరుని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడంతో, ప్రజలంతా జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తమ మద్దతు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య చెప్పినట్టుగానే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కట్టుబడి ఉన్నానని ప్రజలకు అభినందన సభలలో తెలిపారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పడితే ప్రజలకు పాలన వెసులుబాటు కలుగుతుంది. ఉపాధి అవకాశాలు పెంపొందించబడతాయని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని ఏండ్ల నుండి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.రైతులకు భూముల సమస్యలు పరిష్కరించబడతాయి.



ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పడితే మొదటగా ప్రజలకు పరిపాలన అందుబాటులోకి వస్తుంది. రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీఓ) అందుబాటులో ఉంటాడు. ప్రజలకు ముఖ్యంగా,భూములకు సంబంధించిన అనేక పెండింగ్ లో ఉన్న భూమి సమస్యల పరిష్కారం,ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల(షాద్ ముబారక్,రైతు బంధు,రైతు భీమా,కళ్యాణ లక్ష్మి, బర్త్, డెత్ సర్టిఫికెట్స్,ప్రభుత్వాలు మారినపుడు,)ఇతర అనేక ప్రభుత్వ పథకాలు అమలు కోసం దరఖాస్తులు చేసుకోవడానికి,ఫలితాలు పొందడానికి పరిపాలన సౌలభ్యంగా ఉంటుంది.రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం కు అనుబంధంగా,అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పడుతాయి. అవి,రిజిస్ట్రేషన్ కార్యాలయం,డీఎస్పీ, డీసీపీ, ఏసీపీ, సీఐ, కొలతలు తూనికలు,సీటీఓ, లేబర్ ఆఫీస్,ఆర్ అండ్ బీ, ఎల్ఐసీ,హెడ్ పోస్టాఫీసు, డివిజన్ లెవెల్ విద్యుత్ సంస్థలు, విద్యా సంస్థలు తదితర ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పడుతాయి. ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పడడం అంటే,అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు(వాళ్ళు అధికారులు,ఆఫీసర్స్,వివిధ సెక్షన్ ల ఉద్యోగులు) కొత్తగా నియమింపబడుతారు. కొంత నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని విద్యావంతులు చెబుతున్నారు.

ప్రస్తుతం భువనగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో 12 మండలాలు కొనసాగుతున్నాయి.పాలన పరంగా ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సమస్యలు పరిష్కారం కాకుండా అపరిష్కృతంగా ఉంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పది జిల్లాలకు మరో 23 జిల్లాలు కలిపి మొత్తం 33 జిల్లాలుగా చేసింది.దీని కొనసాగింపుగానే,కొత్త గ్రామ పంచాయతీలు,మండలాలు,రెవెన్యూ డివిజన్ లు గా ఏర్పాటు చేసింది.పరిపాలన ప్రజలకు అందుబాటులోకి తేవడం, సౌలభ్యంగా ఉంటుందని నూతన జిల్లాల ఏర్పాటు జరిగింది. ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని ప్రజల డిమాండ్ తప్ప,ఇది రాజకీయ పార్టీలు చేస్తున్న డిమాండ్ కాదు. ప్రజల నుండి వచ్చిన ఈ డిమాండ్‌ను అఖిలపక్ష కమిటీ, రాజకీయ పార్టీలు బాధ్యతతో తమ భుజాలపై వేసుకుని పనిచేస్తున్నాయి .రెండేండ్ల క్రితమే ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పడుతుందని,త్వరలో గెజిట్ నోటిఫికేషన్ వస్తుందని,చెప్పిన ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని గత పాలకులు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే చర్యలు చేపట్టాలని పోరాడుతున్న భౌతిక పరిస్థితి మన ముందు ఉన్నది.

ఆలేరు నియోజక వర్గంకు వంద పడకల ఆసుపత్రి,మెడికల్ కాలేజీ మంజూరు అయినది.70 లక్షలతో పశువుల హాస్పిటల్ మంజూరు అయిన ది.ఇవన్నీ వేరే ప్రాంతానికి తరలించుకపోతున్న దుస్థితి నేడు నెలకొన్నది.దశాబ్దాల నుండి ఆలేరు వెనకబాటు కు గురవుతుంటే, ఆ కాలంలో ఏర్పడిన ప్రభుత్వ కార్యాలయాలు,కొత్తగా మంజూరు అయితే అవన్నీ ఆలేరు ను విడిచి పోతున్న స్థితి . ఈ పరిస్థితులలో ప్రజలకు ప్రత్యామ్నాయం ఏమిటి? ఇలాంటి పరిస్థితి రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో, ఎ యొక్క నియోజకవర్గ కేంద్రానికి ఇలాంటి అన్యాయం జరగలేదని ఎక్కడ చూసినా ప్రజల మధ్య చర్చ జరుగుతుంది . నియోజకవర్గ కేంద్రం ఒకచోట , అధికారిక కార్యాలయాలు, అభివృద్ధి మరొకచోటనా అని ప్రజలు నిలదీస్తున్నారు.అది ఒక్క రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తప్ప మరో మార్గం లేదు.ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పడితే,ముందుగా చెప్పుకున్నట్లుగా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారు.

ఇపుడున్న భువనగిరి రెవెన్యూ డివిజన్ 12 మండలాల నుండి,ఐదు మండలాలను విడదీసి(గతంలో ప్రభుత్వం తరఫున ఐదు మండలాలను కలిపి,ఆలేరు,గుండాల, మోట కొండూరు, రాజా పేట,యాదగిరిగుట్ట తో రెవెన్యూ డివిజన్ ఏర్పడుతున్నదని ప్రకటించారు.ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తే,ఐదు మండలాల పరిధిలోని ప్రజలు ఆలేరు రెవెన్యూ డివిజన్ కేంద్రం కు వివిధ పనుల నిమిత్తం రావడం వలన,ఆలేరు రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి.ఒకప్పుడు ఆలేరు సమితిగా,తాలుకాగా ఉన్నప్పుడు వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలు విరజిల్లింది.నేడు అదే పరిస్థితి వస్తుందని ప్రజల విశ్వాసం .

రెవెన్యూ డివిజన్ ఏర్పడిందంటే సబ్బండ వర్గాల ప్రజలకు వృత్తి వ్యాపార అవకాశాలు ఏర్పడుతాయి.ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ వివిధ వర్గాల ప్రజలను కలుపుకొని ఉద్యమిస్తోంది.ఆలేరు ప్రాంతంలో పేరుకు పోయిన అన్ని రకాల మౌలిక సౌకర్యాలు,సమస్యల పరిష్కారం,అభివృద్ధిఅన్ని కూడా రెవెన్యూ డివిజన్ గా ఏర్పడడంతో పరిష్కారం అవుతాయని, స్థానిక అన్ని పక్షాలు ఒక్కటై ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కోసం పోరాడాలని అఖిలపక్ష నాయకులు ప్రజలు కోరుతున్నారు.



కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు
దాసరి పాండు, కల్లూరి మల్లేశం

నవతెలంగాణ - భువనగిరి

నూతనంగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవలంబించిన కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. రాష్ట్రంలో సంఘటిత,అసంఘటిత కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీస పనికి తగిన వేతనాలు అందక పెరిగిన నిత్యావసర ధరలతో కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల ముందు అనేక రంగాల కార్మికులు సమ్మె నిర్వహించారన్నారు. అంగన్ వాడీలు,గ్రామ పంచాయతీ కార్మికులు,ఆశాలు, మధ్యాహ్నబోజన కార్మికులు సమ్మె చేస్తే గత ప్రభుత్వం దాటవేత చేసిందని వెంటనే వారి సమస్య పరిష్కరించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందివ్వాలని కార్మిక శాఖలో ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న క్లైములు విడుదల చేసి బడ్జెట్ లో కేటాయించిన డబ్బులు కార్మికులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘ: జిల్లా కోశాదికారి దోనూరి నర్సిరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాష, గొరిగె సోములు,జిల్లా సహాయ కార్యదర్శులు బోడ భాగ్య,మాయ కృష్ణ, తుర్కపల్లి సురేందర్, జిల్లా కమిటి సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, మాతయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, పోతరాజు జహంగీర్, మంచాల మధు, బత్తుల దాసు, మారయ్య పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు, చెప్పులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు దేవలమ్మ నాగారం సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి బ్యాగులు, శాండిల్ చెప్పులు శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కళ్లెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ కింద చౌటుప్పల్ డివిజన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు.177 పాఠశాల విద్యార్థులకు 92 వేల విలువైన బ్యాగులు చెప్పులు అందజేశారని అన్నారు .పేద పిల్లలకు మెరిట్ స్కాలర్షిప్ ఇస్తూ ఉన్నత విద్యకు చదువుతున్న పిల్లలకు కూడా ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న దివీస్ యజమాన్యాన్ని కృతజ్ఞతలు తెలిపారు.స్కూల్ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని జీవితంలో స్థిరపడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు గురువా రావు,రేణుక దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు ఎస్ఎంసి కమిటీ చైర్మెన్లు గట్టు సుధాకర్,ఉదరి రమేష్,అనిల్ కుమార్ రెడ్డి,సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టాటాఏసీ బోల్తా

15 మందికి గాయాలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ప్రమాదవశాత్తు వ్యవసాయ కూలీలతో వెళ్తున్న టాటా ఏసీ బొల్లేపల్లిలో గ్రామ శివారులో బోల్తాపడడంతో 15 మందికి గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామ శివారులో వలస కూలీలను తీసుకెళ్తున్న టాటా ఏసీ వాహనం బోల్తా 15 మందికి గాయాలయ్యాయి. భువనగిరి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆరుగురిని హైదరాబాద్‌కు తరలించారు. కూలీలు అందరూ వరి నాట్లు వేయడానికి వచ్చినట్లు సమాచారం. వీరిది.ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్లకు చెందిన వలస కూలీలుగా గుర్తించారు.

బంజారా ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

నవతెలంగాణ - భువనగిరి

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజన (లంబాడి) జాతికి చెందిన ఎమ్మెల్యేల్లో ఒకరికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే గిరిజనులకు అపారమైన ప్రేమ, గిరిజనుల పట్ల ఇందిరాగాంధీ చూపిన చొరవ గిరిజన ప్రజలు ఎప్పుడు మరువలేనిదన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీలో గిరిజనులకు ఒక మంత్రి పదవి కేటాయించి 45 లక్షల గిరిజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవి నాయక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు ప్రవీణ్ నాయక్, సురేష్ నాయక్, రమేష్ నాయక్,మండల అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ -భువనగిరి

పట్టణకేంద్రంలో శుక్రవారం కేంద్రీయ విద్యాలయ 60 ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని గ్రాండ్ పేరెంట్స్ డేన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ చంద్రమౌళి మాట్లాడుతూ కె వి స్కూల్ యొక్క చరిత్రను పిల్లల పెంపకంలో గ్రాండ్ పేరెంట్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.విద్యార్థులు సంస్కృత కార్యక్రమంలో భాగంగా పాటలు పాటలు విచిత్ర వేషాధారణ నిర్వహించారు.

చెట్టును ఢీకొట్టిన వరి కోత మిషన్

- డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

నవ తెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని మొగిలిపాకలో శుక్రవారం ప్రమాద వశాత్తు వరి కోత మిషన్ రోడ్డుపక్కన చెట్టుకు ఢీకొట్టడంతో డ్రైవర్ శ్రీకాంత్ కు గాయాలు అయ్యాయి. అటుగా వెళుతున్న ప్రయాణికులు గమనించీ డ్రైవర్ ను బయటకు దింపి 108 కు సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి వెళ్లి వైద్యం నిమిత్తం శ్రీకాంత్ ను భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు.

దాత బల్ల దామోదర్ దంపతులకు సత్కారం

నవతెలంగాణ- రాజాపేట

రాజపేటకు చెందిన రిటైర్డ్ ఎంఈఓ సీనియర్ సిటిజన్ ఫోరం మండల శాఖ అధ్యక్షులు బల్ల దామోదర్ వరలక్ష్మి దంపతులను శుక్రవారం యాదగిరిగుట్ట పద్మశాలి సత్రంలో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. రజతోత్సవాల సందర్భంగా సత్రం దాత కావడంతో ఈ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సత్రం నాయకులు పాలకవర్గం దాతలు సభ్యులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -రాజపేట

మండలంలోని బేగంపేట గ్రామంలో పులి వీరాంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి మృతిచెందాడు. వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ఆలేరు శాసనసభ్యురాలు బీర్ల ఐలయ్య ద్వారా 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్, సందర్, గోపాల్ , భాను, భాస్కర్, సత్తయ్య పాల్గొన్నారు.

అప్పులు చేయడంలో కేసీఆర్ ఘనుడు

- పీసీసీ జనరల్ సెక్రెటరీ బక్క జడ్సన్

నవ తెలంగాణ - భువనగిరి



అప్పులు చేయడంలో కేసీఆర్ ఘనుడు అని....వరంగల్ సెంట్రల్ జైలును సైతం తాకట్టు పెట్టడానికి కూడా వెనకాడలేదని పీసీసీ జనరల్ సెక్రెటరీ బక్క జడ్సన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రహదారి బంగ్లాలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సెంట్రల్ జైలును మహారాష్ట్ర రాష్ట్రంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్యాంకులో కుదువ పెట్టిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కల్వకుంట్ల కుటుంబం ,బీఆర్ఎస్ నాయకులు చేసిన అక్రమాలపై అనేక కేసులు వేసి నిజ నిజాలను బయటికి తీసుకురావడంలో ప్రజలకు చేరవేయడంలో ఎంతో కృషి చేశామన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం 1200 మంది అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. .జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయనున్నట్లు తెలిపారు. పట్టభద్రులు, నాయకులు మద్దతు తెలిపాలని కోరారు. నిరుద్యోగులు, విద్యార్థుల వానిని చట్టసభలలో వినిపించేందుకు తనను ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు పోత్నక్ ప్రమోద్ కుమార్, ఈరపాక నరసింహ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, స్టాన్లీ, పిట్టల బాలరాజ్,కొల్లూరు రాజు,భువనగిరి వెంకట్ రమణ,డాకూరి ప్రకాష్,నాగారం శంకర్,గ్యాస్ చిన్న,దర్గాయి దేవేందర్ పాల్గొన్నారు.

గాంధీపార్కును సుందరీకరణంగా తీర్చిదిద్దాలి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గాంధీపార్కును సుందరీకరణంగా తీర్చిదిద్ది ప్రజలు సేదతీర్చడానికి అనుగుణంగా రూపకల్పన చేయాలని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. శుక్రవారం ఆయన గాంధీపార్కును సందర్శించి పార్కులో నిర్మాణం చేస్తున్న డ్రయినేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, నాయకులు తాడూరి పరమేశ్, బొబ్బిళ్ల మురళి, దాచేపల్లి ప్రకాశ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీపనులపై గ్రామసభ

నవతెలంగాణ -రాజపేట



మండలంలోని జాల గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ ద్వారా చేపట్టే అభివృద్ధి పనులపై గ్రామ సభ నిర్వహించారు. రైతులకు ఉపయోగపడే పండ్ల తోటలు కాలువలు అభివృద్ధి గట్లు వేయుట కంపు చెట్లను తొలగించుట తదితర పనుల కోసం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులను ఉపాధినములను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జిల్లా రాష్ట్ర స్థాయిలో గ్రామాన్ని గుర్తించారని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు ఐకమత్యంతో అభివృద్ధికి సహకరించినందుకు ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధముల నరసింహులు, వార్డు సభ్యులు పరమేశ్వర్ రెడ్డి, కనుకయ్య,సుశీల, మొగిలి వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బర్మ కవిత, కరోబార్ నరసింహులు గ్రామంలోని మహిళా సంఘం నాయకులు గ్రామ పెద్దలు యువకులు, కార్యదర్శి ఉమేష్ పాల్గొన్నారు.

బట్టి విక్రమార్కను కలిసిన డాక్టర్ నగేష్

నవతెలంగాణ- ఆలేరుటౌన్



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను శుక్రవారం హైదరాబాదులో ప్రజాభవన్‌లో ఆలేరు మాజీ శాసనసభ్యులు, జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్, కుడుదుల నగేష్ మిత్రులైన వైద్యాధికారులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ విప్‌గా బీర్ల ఐలయ్యను ప్రకటించడంపై..

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ -రాజపేట


రాజ పేట

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను ప్రభుత్వ విప్ గా నియమించడంతో శుక్రవారం రాజపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజాపేట లోని మహాత్మా గాంధీ కూడలి వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు చెబుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, నాగీర్తి రాజిరెడ్డి, కాలే సుమలత, సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం,చిలువేరు బాలరాజ్ గౌడ్, రాంజీ నాయక్, కేదారి గౌడ్ ,అంకతి బాలయ్య, గౌటి లక్ష్మణ్, శ్రీశైలం, గౌర బక్కయ్య, వీరయ్య, భూపతి యాదగిరి, రంగ నరేష్ , నవీన్ కుమార్, సురేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హర్షం వ్యక్తం చేసిన బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

తెలంగాణ ప్రభుత్వం నలుగురు శాసనసభ్యులను ప్రభుత్వ విప్ లుగా ప్రకటించి అందులో సామాజిక న్యాయానికి పెద్ద పేట వేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వారికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం అసెంబ్లీ ఆవరణలో ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.


యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట రూరల్ : ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ప్రభుత్వ విప్ గా ప్రకటించడంతో పెద్ద కందుకూరు సర్పంచ్ భీమంగాని రాములు శుభాకాంక్షలు తెలియజేసి, సన్మానం చేశారు. అనంతరం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు శుక్రవారం, సర్పంచ్ భీమగని రాములు ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీలలో జరగనున్న నిమ్మగుండ్ల ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహెూత్సవానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాల్నే స్వామి, గంధ మల్ల రాములు, డీలర్ శంకర్, కొల్లూరు కిష్టయ్య, తుంగ అశోక్, కాల్నే రాజు తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట మండలం రామాజిపేట శుక్రవారం, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుండే సిద్దులు ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రభుత్వ విప్ గా అపాయింట్మెంట్, హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామాజీపేట గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు నరేష్, యూత్ అధ్యక్షులు కృష్ణస్వామి, ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, మొగలిపాక శంకర్, నమిలే కేశవులు, కల్లూరి భాస్కర్ రెడ్డి, గంధ మల్ల గంగయ్య, దేవినూరి బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.


ఆలేరుటౌన్

ఆలేరుటౌన్: పట్టణంలో శుక్రవారం ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను ప్రభుత్వ విప్‌గా ప్రకటించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. స్వీట్లు పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. మజీద్ వద్ద ముస్లిం సోదరులు మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎ ఏజాస్, ఎమ్ డి జైనుదిన్,కె లోకేష్, సంపత్ , సురేష్, జహంగిరి, బాబా, గౌస్, రఫీ, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి దగ్ధం

నవతెలంగాణ -వలిగొండరూరల్



ప్రమాదవశాత్తు పత్తి మిల్లులో మంటలు వ్యాపించి పత్తి దగ్ధమైన ఘటన మండలంలోని నర్సాయిగూడెం లో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. రైతులు, మిల్లు సూపర్వైజర్ వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నర్సాయిగూడెంలో గల ఎస్ టి ఎల్ పత్తి మిల్లులో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి చెలరేగి పక్కనే నిల్వ ఉన్న పత్తికి మంటలు అంటుకొని సుమారుగా 10 క్వింటాళ్ల పత్తి దగ్ధమైంది. ప్రమాదాన్ని గమనించిన సిబ్బంది వెంటనే అప్రమత్తమై మంటలు ఆర్పినట్లు మిల్లు సూపర్‌వైజర్ తెలిపారు.

ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ఎమ్మెల్యేగా బత్తుల లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. అసెంబ్లీ ఆవరణలోని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ చాంబర్‌లో ఎమ్మెల్యేగా బత్తుల లక్ష్మారెడ్డిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం బీఎల్ఆర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో పాటు రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికు ఆయన సతీమణి మాధవి, స్థానిక కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్, పొదిలా శ్రీనివాస్, చలపతిరావు,ఇజ్రాయల్ రవీందర్, లింగయ్య తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

19న ఉచిత సంతాన సాఫల్య వైద్యశిబిరం



నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డు సత్యవతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆస్పత్రి నందు బూన్ ఐవీఎఫ్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్ సహకారంతో ఈనెల 19న ఉచిత సంతాన సౌకర్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ సురేపల్లి సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగుతుందని తెలిపారు. శిబిరానికి వచ్చే రోగులకు ఆసుపత్రిలో ఉచిత వసతి కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ శిబిరములో స్త్రీల వైద్య ప్రత్యేక నిపుణులు డాక్టర్ సీత గరిమెళ్ళ, డాక్టర్ జి.ఎస్ స్నేహ, డాక్టర్ సంపద సూరేపల్లి, వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. వైద్య పరీక్షలు చేయించుకునే రోగులు8877008093 కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఉచిత శిబిరానికి వచ్చే దంపతులు పాత రిపోర్టులు, ప్రభుత్వ గుర్తింపు ఫోటో ఐడి కార్డును తీసుకురావాలని పేర్కొన్నారు.

తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

దేశవ్యాప్తంగా సమస్యలు పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. దామోదర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోస్టల్ ఎస్పీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున తపాలా ఉద్యోగులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చూడాలని కమలేష్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని వాళ్ళు కోరారు. ఎనిమిది గంటల పని విధానం అమలు చేసి అన్ని రకాల ప్రయోజనాలు వర్తింపజేయాలని కోరారు. సీనియార్టీ ప్రకారం ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ప్రభుత్వ టార్గెట్లను రద్దుచేసి వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా సమ్మె నోటీసు ఇచ్చి దేశవ్యాప్తంగా సమ్మె చేస్తుంటే అధికారులు సమ్మె విరమించాలని నోటీసులు ఇస్తు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సమస్యలు పరిష్కారాం అయ్యేంతవరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని ప్రభుత్వానికి తేల్చి తెలిపారు. తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు, ఆందోళన లు చేసిన కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఏకమై నాలుగు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నామని ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఆరకంటి యాదయ్య, డివిజన్ అధ్యక్షులు వి. సత్తయ్య, డివిజన్ కోశాధికారి ఎల్. దామోదర్ రెడ్డి, రాజు, సబిత, సుచిత్ర, శారద, సునీత, సత్యం, హరీష్, లక్ష్మీ, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం స్ఫూర్తిదాయకం



నవతెలంగాణ-హాలియా

స్వాతంత్ర్య సమర యోధుడు భారత తొలి ఉప ప్రధాని, తొలి భారత హోం శాఖ మంత్రి భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 73వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నాడు అనుముల మండలం లోని చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్దార్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈసందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పల్ రెడ్డి నిర్మల మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశ స్వాతంత్ర్య సాధన కోసం, స్వాతంత్ర్య అనంతరం సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసేందుకు కృషి చేసిన గొప్ప ఆదర్శ నాయకుడు అని అన్నారు. భారత రాజ్యాంగ రచనా ప్రాథమిక హక్కుల కమిటీ చైర్మన్ గా విశిష్ట సేవలందించిన మహోన్నతుడు అని ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మందా సైదులు రావు గౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్యా సునీత, గారపాటి శ్యామలదేవి, తీగల మల్లికార్జున్, కొరేపాక చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

దీకొండ ధనమ్మకు పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షురాలు దీకొండ ధనమ్మ అనారోగ్యానికి గురికావడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమెను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం.. పట్టణానికి చెందిన గంగాధర సైదులు అనారోగ్యంతో మృతి చెందగా.. దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎండి యూసుఫ్, రియాజ్ ఖాన్, రాజశేఖర్, నక్షత్, మహేష్, సతీష్, నరేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన పీఏసీఎస్ వైస్ చైర్మెన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని వెలిమినేడు పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి శుక్రవారం హైదరాబాదులో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను ఇంటి వద్ద కలిసి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ పిశాటి భీష్మారెడ్డి, డైరెక్టర్లు గడ్డం సత్తిరెడ్డి, ఎద్దుల అజిత్ రెడ్డి, టేకుల కవిత అంజిరెడ్డి, ఏనుగు రఘుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ అంజయ్యకు పరామర్శ



నవతెలంగాణ-నకిరేకల్

నోముల గ్రామ మాజీ ఎంపీటీసీ సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు యరకల అంజయ్య అనారోగ్యంతో మిర్యాలగూడెం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం ఆయనను పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకట్ గౌడ్, సీనియర్ నాయకులు లకపాక రాజు పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

గంగాధర సైదులు మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డుకు చెందిన గంగాధర సైదులు అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, కొండ వెంకన్న తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

'రైతు బందుకు దరఖాస్తు చేసుకోవాలి'

నవతెలంగాణ-చిట్యాలటౌన్

కొత్తగా భూమి పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చి ఇప్పటివరకు రైతుబంధు పథకం ద్వారా లబ్ధి పొందని మండలంలోని రైతులు, స్వయంగా తమయొక్క రైతుబంధు వివరాలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు రైతువేదికలలో వెంటనే ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి గిరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

లింగారెడ్డి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కల్వలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గట్టుపల్లి లింగారెడ్డి గ్రామానికి చేసిన సేవలు శిరస్మరణీయమని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు మునుగోడు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు వీ రత్నాకర్ రావు, నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం కల్వలపల్లి గ్రామానికి వెళ్లి మృతి చెందిన లింగారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం పట్టుదలతో పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన లింగారెడ్డి మృతి బాధాకరమని అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి నరసింహారెడ్డి వారి కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

27 లోగా ఖర్చుల వివరాలను సమర్పించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర శాసన సభ సాధారణ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలు డిసెంబర్ 27వ తేదీ లోగా సమర్పించాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ రిటర్నింగ్ అధికారులను,సహాయ వ్యయ పర్యవేక్షణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ వ్యయ పర్యవేక్షణ అధికారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోటీ చేసిన అభ్యర్థుల ప్రతి రోజూ నిర్వహించిన అకౌంట్స్ రిజిస్టర్లు, క్యాష్ రిజిస్టర్లు, బ్యాంక్ రిజిస్టర్లు,సమగ్ర వివరాలను నియోజకవర్గాల వారిగా సమీక్షించారు. సి 13 రిపోర్ట్స్, అనెక్సర్ లను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రొఫార్మాలలో నింపే విధానాన్ని రిటర్నింగ్ అధికారులు,సహాయ వ్యయ పర్యవేక్షణ అధికారులు స్వయంగా పర్యవేక్షించాలన్నారు. ఎందుకంటే ఎలక్షన్ కమిషన్ వెబ్సైట్లో ఎన్కోర్ ద్వారా సంబంధిత డాటాను నమోదు చేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి ఆర్. కిరణ్ కుమార్, రిటర్నింగ్ ఆఫీసర్లు రవి, చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

20న మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీవ్స్ దేశవ్యాప్త సమ్మె



- జయప్రదం చేయాలంటూ పట్టణంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఈ నెల 20న మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ దేశ వ్యాప్తంగా ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని టియంయస్ఆర్‌యూ నాయకులు పిలుపునిచ్చారు. 20న జరిగే ఒక రోజు సమ్మెను జేయప్రదం చేయాలంటూ శుక్రవారం నల్గొండ పట్టణంలో మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటిటివ్ యూనియన్ (సీఐటీయూ) బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976ను పునరుద్ధరించి కాపాడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విధానాలు మార్చుకోకపోతే ఈ ఒక్కరోజు సమ్మెతో ఆపకుండా పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిల్ కోర్ కమిటీ మెంబర్ సోమా స్వామీ, జిల్లా అధ్యక్షులు నిరంజన్,కార్యదర్శి రవి కుమార్ రావుల, కోశాధికారి పొలా రమేష్, ఉపాధ్యక్షులు మహేష్, ఉపకార్యదర్శి జీవన్, కార్యవర్గ సభ్యులు రాంబాబు, ముకేష్, శ్రీను, శ్రవణ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన సన్‌షైన్ విద్యార్థులు

నవతెలంగాణ-చండూరు

కోదాడ పట్టణంలొ జరిగిన జిల్లా స్థాయి రైఫిల్ షూటింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్థానిక సన్ షైన్ పాఠశాల విద్యార్థులు బి.చైతన్య మరియు బి లలిత్ కుమార్ ఇద్దరు రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్‌కు ఎంపికైన సందర్భంగా విద్యార్థులను, వారికి అత్యుత్తమ శిక్షణ అంధించిన శిక్షకులు నాని, అన్వేశ్, ప్రవీణ్ లను పాఠశాల కరెస్పాండెంట్ కోడి వెంకన్న ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రైఫిల్ షఉటింగ్ శిక్షణ ద్వార విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుంది అని తద్వార చదువులలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకు రావచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడి సుష్మ మరియు ప్రిన్సిపాల్ రవికాంత్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంజీయూలో హ్యాండ్‌బాల్, హాకీ పోటీలు



నవతెలంగాణ-నార్కట్ పల్లి

ఎంజీయూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఐసిటి అండ్ ఐయుటి జట్ల ఎంపికలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని కళాశాలల విద్యార్థులు నువ్వా నేనా అన్న రీతిలో పోటీపడ్డారు. శుక్రవారం జరిగిన హ్యాండ్ బాల్, హాకీ పోటీలకు ఉమ్మడి జిల్లాల నుంచి విశేష స్పందన లభించింది. మహిళా జట్టు 8 పురుషుల జట్లు 10 వచ్చినట్లు ఎంజియూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఉపేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ పోటీలను ఎంజియూ ఓఎస్‌డి టు విసి ప్రొఫెసర్ అల్వాల రవి, స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంజియూ పీడీలు డాక్టర్ మురళి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర పీడీలు అధ్యాపకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జడల పూలమ్మ

నవతెలంగాన-చిట్యాలటౌన్

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్ జడల పూలమ్మ చిన్న మల్లయ్య శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వాటిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలియజేశారు.



మంత్రి తుమ్మలను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును టీఎన్జీఓవో జిల్లా అధ్యక్షులు ఎం. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ల మురళి, జిల్లా ఉపాధ్యక్షులు డిఐ రాజు తదితరులు ఉన్నారు.

అదనపు అడ్వకేట్ జనరల్‌గా రజినీకాంత్ నియామకం



నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పినవూర గ్రామానికి చెందిన తేరా రజినీకాంత్ రెడ్డిని తెలంగాణ ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ (ఏజీ)గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి ఆర్. తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. రజినీకాంత్ రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీ తరుపున పలు కేసులు వాదించి అదనపు అడ్వకెట్ వారికి న్యాయం చెశారు. అందులో భాగంగా ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి, మల్లురవి వ్యక్తిగత కేసులను సహితం వాదించారు. వారికే అదనపు అడ్వకేట్ జనరల్ గా ప్రభుత్వం నియమించిడం పట్ల సాగర్ నియోజకవర్గం ప్రజలు, ముఖ్యంగా పెదవూర, పినవూర గ్రామస్తులు హర్షము వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెటలంగాణ-నాంపల్లి

మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో ఆక నరసింహ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ గఫార్ ద్వారా నరసింహ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి రామస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, రాములు, పర్వతాలు, రాజు, పెద్దిరాజు, క్షత్రయ, హుసేన్, శివ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

తబ్లిగీ జమాత్‌కు నిధుల విడుదలపై హర్షం



నవతెలంగాణ-మిర్యాలగూడ

వచ్చే ఏడాది 2024 జనవరి 6,7,8, తేదీలలో వికారాబాద్ జిల్లాలోని పరిగిలో జరిగే రాష్ట్ర తబ్లిక్ జామత్ కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయటం పట్ల అల్ మదీనా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముఫ్తి ఉమర్ ఖాస్మి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జమాత్ నడుపుకునేందుకు మూడు రోజులపాటు జరిగే కార్యక్రమానికి సౌకర్యాలు కల్పన కోసం రెండు కోట్ల 45 లక్షల 93 వేల 847 రూపాయలు విడుదల చేయడం అన్నారు. ముస్లింల సమాజ సమావేశం కోసం నిధులు విడుదల చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యొక్క లౌకికవాదానికి నిదర్శనం అన్నారు. గతంలో నిధులు విడుదల చేసిన సంఘటన లేవని జాతీయతతో సంబంధం లేకుండా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. హర్షం ప్రకటించిన వారిలో హాఫీజ్ రఫీక్ ఖాన్, హాఫిజ్ ఇంతియాజ్ ఖాన్, ఇమ్రాన్, ఫజల్, నాయబ్, నజీర్, యునస్, అకీబ్ తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరభ్యాసం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని నామాపురం,కొట్టాల గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ పాల్గొని చిన్నారుల చేత అక్షరాభ్యాసం,అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి పోషకాహారం పై చిన్న పిల్లల తల్లులకు,గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సౌజన్య, రజిత,మంగమ్మ, చిన్నపిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొనడం జరిగింది.

ఘనంగా గాయత్రీ యజ్ఞ మహోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం ఆంజనేయ స్వామి గురు స్వాములు మరియు స్వాముల ఆధ్వర్యంలో మహోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యజ్ఞ మహోత్సవానికి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమాన్ దీక్ష పీఠాధిపతులు జయరాం గురుస్వామి, హనుమాన్ శక్తి జాగరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయప్రోలు మురళి శర్మ గురు స్వామి,దత్రు గురుస్వామి, హనుమాన్ శక్తి జాగరణ సమితి పట్టణ అధ్యక్షులు పతాని కృష్ణ నేతృత్వం లో కన్నుల పండుగ గా నిర్వహించారు. అనంతరం కలశ ఊరేగింపు హనుమాన్ టెంపుల్ నుండి చర్చి రోడ్డు మీదుగా రౌండ్ వద్దకు చేరుకొని మేళ తాళాలతో, డప్పులతో,మహిళలు కోలాటాలతో కన్నుల పండుగ ఊరేగింపును నిర్వహించారు. అఖండ దీపారాధన గణపతి పూజ,కలశ మహోత్సవం,అనంతరం హోమం,దాతల సహాయంతోఅన్నదాన కార్యక్రమం నిర్వహిచారు. ఈ గాయత్రి యజ్ఞ మహోత్సవ కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి అలయ్య కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గోవర్ధన శరణ్య చార్యులు,గోవర్ధన శ్రీ రామాచార్యులు, కృష్ణ ప్రసాద్ చార్యులు,కార్యనిర్వహకులు జయరాం గురుస్వామి,రంగా గురుస్వామి,చిన్న గురుస్వామి,కృష్ణారెడ్డి గురుస్వామి,విజయ్ గురుస్వామి,శ్రీనివాస్ గురు స్వామి,ముత్యాలు గురుస్వామి,రాజు గురుస్వామి దాసరాజు జయరాజు గురుస్వామి,దశరథ గురుస్వామి,సతీష్ కుమార్ గురు స్వామి,తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల మార్పునకు సమావేశం



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు గాను మిర్యాలగూడ పట్టణ, మండల పరిధిలో గల పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులతోపాటు నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకై ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మీ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ హరిబాబు, మున్సిపల్ కమీషనర్ పూర్ణచందర్‌రావు, ఎంపీపీ నూకల సరకహన్మంతరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భోగవెల్లి వెంకటరమణచౌదరి, ఆయా పార్టీల మండల, పట్టణ అధ్యక్షులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బేస్బాల్ క్రీడలో పలివెల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-మునుగోడు

ఈనెల 14 న నల్గొండ జిల్లాలోని కోదాడ మండలంలో 67 వ నేషనల్ స్కూల్ గేమ్స్ లో భాగంగా బాల బాలికలకు అండర్ 14,17 బేస్బాల్ క్రీడలు నిర్వహించగా మునుగోడు మండలంలోని పలివెల విద్యార్థులు పాల్గొనడంతో సెలక్షన్ నిర్వహించగా అందులో అండర్ 17 బాలుర విభాగం నుండి వి మోక్షజ్ఞ, ఏ వినయ్, ఎం రోహిత్. అండర్ 17 బాలికల నుండి డి మేఘన, జై నక్షత్ర అండర్ 14 బాలుర విభాగంలో జి దినేష్ కార్తీక్, ఎం సాయి చరణ్ తేజ్, జి సిద్ధు, పి సాయి చరణ్, అండర్ 14 బాలికల విభాగంలో బి కీర్తన, బి వైష్ణవి, వి ఉషశ్రీ జిల్లా టీంకు సెలెక్ట్ అవ్వడంతో ఆ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ హెప్సిభా, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

మోత్కుపల్లి నరసింహులును సన్మానించిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాజీ మంత్రి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి నరసింహులు ని హైదరాబాద్ బేగంపేట లో తన నివాసంలోఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఎన్నికల్లో తనకు సహకరించినందుకుగాను శాలు వాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే గ అత్యధిక మెజార్టీతో గెలవడంతో పాటు, ప్రభుత్వ విప్‌గాగా ఎం పికైన సందర్భంగా ఐలయ్యకు, మోత్కుపల్లి నరసింహులు అభినందిస్తూ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.



కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన 'తేజ' విద్యార్థులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని తేజ విద్యాలయ విద్యార్థులు అకాడమిక్ చదువుల్లో భాగంగా కృష్ణా జిల్లా గరికపాడులోని డా.కేఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రాన్ని శుక్రవారం సందర్శించినట్టు ఆపాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి శుక్రవారం తెలిపారు.పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులు ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తుంది.ఆధునిక వ్యవసాయ విధానపద్ధతులు గురించి అక్కడ వ్యవసాయ శాస్త్రవేత్తలు లక్ష్మీకళ, జస్వంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పద్మావతి విద్యార్థులకు చక్కగా వివరించారు.ఉద్యానవనాల పెంపకం, నేలలపరిరక్షణ, సారవంతం, సేంద్రియ ఎరువులతయారీ, నీటి పొదుపు సంరక్షణ పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్‌మాదురి, సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.



భువనగిరికి క్రీడా సముదాయం మంజూరు

- క్రీడాకారులకు అందుబాటులో క్రీడా మైదానాలు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి గ్రామంలో క్రీడా సముదాయాన్ని రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అందుకోసం పది ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించనున్నది .10 ఎకరాలలో తయారు చేయనున్న క్రీడా సముదాయం ఏర్పాటు చేస్తే స్థానికంగా క్రీడాకారులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. వివిధ ఆటలు క్రీడలు , ఫిట్నెస్ కార్యక్రమంలో పాల్గొనడానికి సౌకర్యాలను అభివృద్ధి చేయ నున్నారు. దీనిలో పూర్తిస్థాయి స్టాండర్డ్ సైజు క్రికెట్ పెవిలియన్, 400 మీటర్ల స్టాండర్డ్ రన్నింగ్ ట్రాక్, ఫ్లయింగ్, సదుపాయం వాలీబాల్ కోర్టు, ఓపెన్ కరాటే జుడో, ఇండోర్ స్టేడియంలో యూనిక్స్ సింథటిక్ బ్యాట్మెంటన్ కోర్టులు, కబడ్డీ కోర్టులు ఎల్‌ఈడీ లైట్లు ఉంటాయి. అత్యాధునిక ర ఫిట్నెస్ సెంటర్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్ చెస్ సౌకర్యాలు కలిగి ఉంటాయి. ఇండోర్ స్పోర్ట్స్ హాల్, స్టేట్ ఆఫ్ ఆర్ట్స్ ఫిట్నెస్ సెంటర్లో అత్యంత ఆధునికమైన క్రియాత్మకమైన ఫిట్నెస్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. గ్రాస్ ఫుట్బాల్ మైదానం , సింథటిక్ టెన్నిస్ కోర్టు ఒక సిమెంట్ బాస్కెట్ బాల్కోర్టు మహిళల కోసం ప్రత్యేకమైన అత్యాధునిక ఫిట్నెస్ సెంటర్ యోగ , బోధన కోసం యోగా కేంద్రాలు ఉంటాయి.

జిల్లాకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ రావడం పట్ల హర్షం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యాదాద్రి జిల్లాలోని భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు గ్రీన్ సిగ్నల్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడం పట్ల పలువురు క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు శుక్రవారం వేరువేరు గా హర్షం వ్యక్తపరిచారు.


అభినందనలు



ఫైల్(ఫొటో)

యాదాద్రి భువనగిరి జిల్లాకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రభుత్వ ప్రకటించడం పట్ల వ్యాయామ ఉపాధ్యాయులు పి. పాండురంగం, కోనేటి గోపాల్ ఇతర క్రీడాకారులు ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ రావడానికి కృషి చేసిన నల్గొండ, భువనగిరి ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , కుంభం అనిల్ కుమార్ కు కాంగ్రెస్ నాయకులు అతహార్ కృతజ్ఞతలు తెలిపారు.


చరిత్రకు చెదలు



- వెలవెలబోతున్న రాజదర్బారు
- రాజులతో పాటే పోయిన బురుజుల దర్పం
- గుప్త నిధుల దాడులకు కుప్పకూలిన దేవాలయాలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలానికి ఘన చరిత్ర ఉంది. మండలంలోని రాచకొండలో రాజులేలిన కొండలు వాటిపై మానవ శక్తితో నిర్మితమైన కళా నైపుణ్యం కలిగిన రాతి కట్టాడాలు ఉన్నాయి. 10 దశాబ్దాల క్రితం రాచకొండ రేచర్ల పద్మనాయకుల రాజధాని నగరం. తూర్పు పడమరలో గా వ్యాపించిన ఎత్తైన గుట్టలు వాటి మధ్యన వందలాది అడుగుల ఎత్తులో ఉందో కచేరి కొండ దాని చుట్టూ పెద్ద పెద్ద బండరాళ్లతో నిర్మించిన ప్రహరీ గోడ మధ్య మధ్యన ఎత్తైన బురుజులు వాటిపైన కాపలా కాసే పదాతిదళం,అశ్వదలం,ఈ దుర్గంలోకి ప్రవేశించాలంటే ఆరు సింహ ద్వారాలు దాటాలి.రాతితో నిర్మించిన మెట్ల మీదగా మరో నాలుగు ద్వారాలు దాటాకే అక్కడ కనిపిస్తాయి మండపాలు.అదే రేచర్ల పద్మనాయకుల రాజ దర్బారు.అక్కడ కూర్చుని రాజకీయ కార్యకలాపాలు కొనసాగించేవారు. ఈ కచేరి కొండపై రాజ్య ప్రసాదాలు,రానివాసాలు, జలాశయాలు, తటాకాలు నిర్మితమయ్యాయి. కాలక్రమంలో రాజులు గతించారు. రాచరిక పాలన అంతరించింది. ప్రజాస్వామ్య పాలన ఏర్పడింది. కానీ రాచరిక కట్టడాల రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో నేడు అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. ముఖ్యమైన కట్టడాలు నేలమట్టమవుతున్నాయి. రాచకొండ లో ఉన్న 150 దేవాలయాలు, విగ్రహాలు గుప్తనిధులతో దాడికి ధ్వంసం అయ్యాయి. రాజులు ఏలిన రాచకొండ కొంతకాలం తెలంగాణ రైతాంగ పోరాటానికి, వామపక్ష ఉద్యమానికి స్థావరాలుగా



ఉన్నాయి. ప్రస్తుతం రాచకొండ పేరున పోలీస్ కమిషనరేట్ ఏర్పాటయింది. మండల కేంద్రంలో 300 ఏండ్ల క్రితం సాహస వీరుడు సంస్థానాధీశుడు సోమిరెడ్డి నారాయణపురం చుట్టూ ఎత్తైన కోటగోడలు నిర్మించారు. ఊరికి నాలుగు వైపులా పెద్ద దర్వాజాలను నిర్మించారు.శత్రువులు ఎవరు లోనికి రాకుండా కోట గోడలపై, ద్వారాల వద్ద సైనికులను నియమించారు. పరిపాలనలో సోమిరెడ్డి కొడుకు రాయన్ రెడ్డి తండ్రికి సహకారం అందించేవాడు.అతడు ఎన్నో సాహసాలు చేసి తండ్రిని మించిన తనయుడిగా పేరు తెచ్చుకున్నారు. తండ్రి మరణానంతరం రాయన్ రెడ్డి అధికార పీఠాన్ని అలంకరించారు. నిజాం నవాబు ఆదేశాల మేరకు రాయన్రెడ్డి విద్యాసాగర్ రాజును బంధించి నవాబుకు అప్పగించాడు. అతని ధైర్య సాహసాలకు మెచ్చి నవాబు సర్ మన్నేవార్,సర్ దేశముఖ్, సర్ దేశ్ పాండే వంటి బిరుదులిచ్చి సత్కరించారు. అంతేకాకుండా 11 పరగణాలకు రాయన్ రెడ్డి ని అధిపతిగా నియమించారు. రాయన్ రెడ్డి అదే కాలంలో నారాయణపురం గ్రామం పక్కనే గల కొండపై మూడు బురుజులను, ఫలక్ నామ అనే భవనాన్ని నిర్మించాడు. బుర్జులపై సైనికులను కాపలావుంచి దేశ రక్షణ చర్యలు చేపట్టేవాడు.ఫలక్ నామ ను తన విశ్రాంతి కోసం నిర్మించుకున్నట్టు ప్రచారంలో ఉంది.అట్టి పలక్ నామ నేడు శిథిలావస్థకు చేరుకుని ధ్వంసం అయింది. శిథిలావస్థకు చేరిన చారిత్రక కట్టడాలను పునర్నిర్మించాలని యువకులు,ప్రజలు కోరుతున్నారు.

సంకల్పం, క్రమశిక్షణ, స్వీయఅవగాహనతో విజయం

- ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

స్వీయ అవగాహనతో క్రమశిక్షణ దక్షతలతో విద్యార్థులు ముందుకు సాగాలి అని. మిషన్" వ్యవస్థాపకులు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సి.ఐ ఏడుకొండలు పేర్కొన్నారు.మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కాంపిటీటివ్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన " కెరీర్ డెవలప్మెంట్ అండ్ స్ట్రెస్ మేనేజ్మెంట్ " అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి "ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని విశ్వవిద్యాలయ పట్టాతో పాటుగా ఉద్యోగం సైతం సాధించవచ్చునని అన్నారు. పేదరికం, అవిద్య, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు న్యూనత భావాలను వదిలి జీవిత పాఠాలను పునాదులుగా మార్చి ఎదగాలని సూచించారు. కేవలం డిగ్రీ పట్టభద్రుడైన తాను ఎదిగి " మిషన్" అనే సంస్థ ఏర్పాటు క్రమాన్ని విద్యార్థులకు వివరించారు. స్వచ్ఛందంగా విద్యార్థులకు కోచింగ్ నల్లగొండ పట్టణం నుండే మొదలుపెట్టి నేడు నాగర్ కర్నూల్ కేంద్రంగా ఆన్లైన్ ఆఫ్లైన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఈ మిషన్ లో వేలమంది విద్యార్థులు పాల్గొని లబ్ధి పొందినట్లు తెలియజేశారు. అన్ని సేవల్లోకెల్లా జ్ఞానాన్ని అందించడం శ్రేష్టమని, పే బ్యాక్ టు ద సొసైటీ కి నిజమైన నిర్వచనం అని అన్నారు. విద్యార్థులు తమ వ్యయ ప్రయాసలకు ఓర్చి త్యాగధనులైన తల్లిదండ్రులకు జవాబుదారీగా వారి సుఖ సంతోషాల కొరకు పాటుపడాలన్నారు. సమాజ శ్రేయస్సు, నిజమైన సంతోషం ఇతరులకు సహాయపడటంలోనే ఉందని, ఒత్తిడిని సైతం చేయించుటకు అదే సులువైన ఉత్తమమైన మార్గం అన్నారు. రాబోవు రోజుల్లో క్రమం తప్పకుండా విశ్వవిద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు తన వంతు సహాయాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంపిటీటివ్ సెల్ డైరెక్టర్ డా రమేష్ దోమల, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా మదిలేటి, జ్యోతి, డా రమేష్ చిలుకూరి, డా బిక్షమయ్య తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



వైద్య, ఆరోగ్య రంగాలకు కేంద్రప్రభుత్వం ప్రాధాన్యత

నవతెలంగాణ-అర్వపల్లి

కేంద్ర ప్రభుత్వం వైద్యం, ఆరోగ్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ అధికారులు డా.వీ.బాలకృష్ణన్, డా.మౌసమ్ ఘోష్ అన్నారు.సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలంలోని కాసర్లపహాడ్ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ (పల్లె దవాఖానా)ను తనిఖీ చేసి, 78 రకాల రికార్డులను పరిశీలించారు. వైద్యం అందిస్తున్న విధానం, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది ప్రజలతో ప్రవర్తించే తీరుతెన్నులను, దవాఖానాలో రికార్డుల నిర్వహణ, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్ నిర్వహణ, దవాఖానా పరిసరాల పరిశుభ్రత తదితరాలను మదింపు చేసి నివేదికను న్యూఢిల్లీలోని కార్యాలయంలో అందిస్తామని తెలిపారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మణిదీప్, జాతీయ ఆరోగ్య మిషన్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ కిరణ్, సీహెచ్‌ఓ చరణ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ డాక్టర్లు చినపాక మణిరత్నం, వీరేంద్రనాథ్, విజయ్, సిబ్బంది పాల్గొన్నారు



వ్యవసాయ కూలీలకు మెరుగైన వైద్యమందించాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని బొల్లెపల్లి శివార్లలో ఆటో బోల్తా పడిన ప్రమాదంలో 15 కూలీలకు గాయాలయ్యాయి.అంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బాపట్ల చెందిన వలస కూలీలు వరి నాట్లు వేయడానికి మూడు రోజుల క్రితం బొల్లెపల్లి గ్రామానికి వచ్చారు..బొల్లెపల్లి చుట్టుపక్కల వ్యవసాయ పనులకు వెళ్లి వస్తుండగా కూలీల ఆటో బోల్తా పడింది ఈ సంఘటన గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కి ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూలీల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

టెన్త్ విద్యార్థులకు టాలెంట్‌టెస్ట్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఎన్ఆర్ఎస్ జూనియర్‌కాలేజీలో పదవ తరగతి విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో టాలెంట్‌టెస్ట్ నిర్వహిస్తున్నట్టు ఆయా సంఘాల కార్యదర్శులు చేపూరి కొండలు, తమ్మన బోయిన నరేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 17న ఉదయం 10 గంటలకు టాలెంట టెస్ట్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.టాలెంట్‌లో విజయం సాధించిన వారికి బహుమతులు ఉంటా యన్నారు. ప్రకటించారు.పూర్తి వివరాలకు 9912950807, 9618309183 సంప్రదించాలని కోరారు.

క్రిస్మస్ వేడుకల నిర్వహణ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి

క్రిస్మస్ వేడుకలు నిర్వహించడంలో భాగంగా ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా మైనారిటీ శాఖ అధికారి యాదయ్య ఆధ్వర్యంలో భువనగిరి సీసీఓసీకమిటీ ని పాస్టర్ల సమక్షంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. అధ్యక్షులు గా ఫాదర్ శౌరిబాబు ప్రధాన కార్యదర్శి గా రెవరెండ్ పిన్నింటి స్టాన్లీ, కోశాధికారిగా రెవరెండ్ డానియెల్ సభ్యులుగా కిరణ్ ,శారా , సుదర్శన్ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా రెవరెండ్ పిన్నింటి స్వామిదాస్, రెవరెండ్ పాల్ ,రెవరెండ్ జాన్సన్ ,ప్రసాదరావు లుగౌరవ సలహాదారులుగా రెవరెండ్ దినకర్ లను ఎందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మైనార్టీ శాఖ మాజీ పాల్గొన్నారు.

గౌరవ పురస్కారాలకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించే క్రిస్టమస్ 2023 వేడుకల కార్యక్రమంలో గౌరవ పురస్కారాలు పొందుటకు నల్లగొండ జిల్లాకు చెందిన అర్హులైన క్రైస్తవ అభ్యర్థులు, సంస్థల నుండి ఈనెల 17లోపు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి టి. విజయేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవ రంగం, విశిష్టమైన వైద్య సేవలు, విద్యాబోధన, రచన రంగం, ఫైన్ ఆర్ట్స్, థియేటరి, క్రీడా రంగాలలో 10 సంవత్సరాలు పైబడి సేవలు అందించి ప్రతిభ కనబరిచిన క్రైస్తవులు, విద్యా వైద్య సామాజిక సేవ రంగాలలో 30 సంవత్సరాలు పైబడిన సేవలందిస్తూ ఉన్న క్రైస్తవ సంస్థలు గౌరవ పురస్కార అందుకొనుటకు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు, సంస్థలు నామినేషన్ కొరకు www.tscmfc.in సైట్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఇతర వివరాలకు 9494345471 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

కిన్నెర లక్ష్మయ్య మృతి పార్టీకి తిరనిలోటు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం పడమటి పల్లి సిపిఐ గ్రామ శాఖ సీనియర్ సభ్యులు, మాజీ వార్డు సభ్యులు కామ్రేడ్ కిన్నెర లక్ష్మయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి అన్నారు. గురువారం లక్ష్మయ్య పార్థివదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనోద్దీన్,శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి,సర్పంచ్ కిన్నెర యాదయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,పల్లా సంజీవ రెడ్డి, పల్లె లాలమ్మ, దాసరి రమేష్,కాటం లక్ష్మయ్య,బొడ్డుపల్లి వెంకటయ్య,ముడి రాజు,పల్లె లింగయ్య,కిన్నెర బారిములు, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

బాలికల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సిడిపిఓ మమత అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలగడప హైస్కూల్లో నిర్వహించిన బేటి బచావో- బేటి పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలని, ఎవరైనా పిల్లలు హింసకు గురైతే 1098 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాధిక, నజీమాబేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాఘవేంద్ర, ఉపాధ్యాయులు అంజయ్య, దయాకర్, పద్మ, రమాదేవి, అంగన్వాడీ టీచర్లు సైదాబీ, అరుణ, మణెమ్మ అంజమ్మ, కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల మార్పుకోరుతూ తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలో నూతనంగా ఏర్పాటైన గుండ్లోరిగూడెం గ్రామంలోని 104 ఓట్లు మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని 157, 159, 163, 164బూతులలో ఉన్న ఓట్లని తమ గ్రామంలోని165 బూతులో చేర్చాలని ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నియోజకవర్గ యువజన నాయకులు జంగిలి నాగరాజ్ శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. దీనిపై ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి సరి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

గంగాధర సైదులు మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని 20వ వార్డుకు చెందిన గంగాధర సైదులు అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు సాకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ, గుడుగుంట్ల బుచ్చి రాములు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పీఏసీఎస్ వైస్ చైర్మెన్

నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, ఈరోజు నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. మరియు ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నోముల జనర్దన్, చింత ధనంజయ, తండ వెంకన్న, బొడ్డు నగేష్ మారోజు ఉదయ్ చారి తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి

నవతెలంగాణ-శాలిగౌరారం

మండల కేంద్రంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని, ఉక్కుమనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామగిరి గ్రామ ఉపసర్పంచి ఆకుల శ్రీనివాస్, సిరిపంగి రాములు, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్, కార్యదర్శి బచ్చు ఆంజనేయులు, చిత్తలూరి శ్రీనివాస్, లోడే సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

అబ్రహం 2వ వర్ధంతి సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-శాలిగౌరారం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ సిలువేరు అబ్రహం రెండవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జ్వాలా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డిసెంబర్ 26న సాయంత్రం మూడు గంటలకు చిత్తలూరు గ్రామంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. అనంతరం పార్టీ గ్రామ కమిటీ ప్రచురించిన అబ్రహం వర్ధంతి సభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సిలువేరు జానయ్య, అంబటి వెంకటేశం, యలమల్ల సైదులు, తుడి శ్రీశైలం, సూర్యారావు సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ స్కిల్ కాంపిటీషన్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

వరల్డ్ స్కిల్ కాంపిటీషన్ 2024 ఫ్రాన్స్‌లో నిర్వహించుటకు షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని, ఈ పోటీలు జిల్లా, రాష్ట్ర, ఫ్రీనేషనల్, ఇంటర్నేషనల్, స్థాయిలో నిర్వహించబడతాయని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్ పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కల అభ్యర్థులు దాదాపు 50కి పైగా నైపుణ్యాలలో పోటీ పడవచ్చు అని పేర్కొన్నారు. ఆసక్తి కలవారు www.skillindiadigital.gov.in లో ఈనెల 20 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్

- దోమలపల్లి లో పట్టపగలు దోపిడీ
- రూ.2 లక్షలు, బంగారం వెండి అపహరణ



నవతెలంగాణ-నల్గొండటౌన్

తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్గా చేస్తూ పట్టపగలు తాళాలు పగలగొట్టి రెండు లక్షల నగదు, బంగారం వెండి గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించిన సంఘటన శుక్రవారం నల్లగొండ మండలంలోని దోమల పెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ మండలంలోని దోమల పల్లి గ్రామానికి చెందిన కాసాని పాపయ్య తన భార్య పిల్లలతో నల్లగొండలో నివాసం ఉంటున్నాడు. ఆయన తల్లి అదే గ్రామంలో పాపయ్య ఇంట్లో ఉంటుంది. శుక్రవారం పాపయ్య తల్లి ఆ ఇంటికి తాళం వేసి పని నిమిత్తం గ్రామంలోకి వెళ్లగా ఇది గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న రెండు లక్షల రూపాయలు, బంగారం తో పాటు వెండి అపహరించు పోయారు. పాపయ్య తల్లి వెంటనే ఇంటికి తిరిగి ఇంటికి వచ్చేసరికి తలుపు తాళాలు పగలగొట్టి ఉండడం బీరువాలో బట్టలు తెల్లాచెదురుగా వేయడంతో లబోదిపోమంటూ ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అంటే నీ కుటుంబ సభ్యులు రూరల్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

కొనసాగుతున్న ఐటీ దాడులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పరిధిలోని పలు రైస్ మిల్లుల మీద ఆదాయపన్ను అధికారులు గురువారం దాడులు చేయగా శుక్రవారం కూడా కొనసాగుతున్నాయి. ఆరు బృందాలుగా ఏర్పడి మిర్యాలగూడలోని సాయి జయలక్ష్మి, సాంబశివ, సూర్య, వైష్ణవి ఫుడ్ రైస్ ఇండస్ట్రీస్, ఆర్ వి ఎస్ రైస్ ఇండస్ట్రీస్ లో ఆదాయ పన్ను అధికారులు విస్తృత సోదాలు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో బియ్యం అమ్మే సమయంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్ను చెల్లించారా లేదా అనే విషయంపై లోతుగా పరిశీలిస్తున్నారు. గురువారం రాత్రి కూడా పొద్దుపోయేంతవరకు తనిఖీలు చేశారు శుక్రవారం ఉదయం నుండి ఇప్పటివరకు తనిఖీలు జరుగుతూనే ఉన్నాయి. రైస్ మిల్లులో లావాదేవీలపై ఆరా తీస్తూన్నారు. కాగా ఎన్నికల ముందు నవంబర్ 16, 17 తేదీలలో ఒక దఫా దాడులు సాగించిన ఐటీ అధికారులు కీలక ఆధారాలు సేకరించారు. ఐదు కోట్ల నగదు తో పాటు కంప్యూటర్లు, హార్డ్ డిస్కులు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. నెల రోజులు గడవక ముందే రెండో దఫా మిర్యాలగూడ మిల్లర్ల పై ఐటీ దాడులు కొనసాగడం మిల్లర్లతో పాటు రియల్ వ్యాపారుల్లో ఆందోళన వ్యక్తం కాగా పట్టణ వ్యాప్తంగా చర్చనీయంగా మారింది. హైదరాబాద్ లో కూడా ఐటీ రైడ్స్ సాగుతున్నందున అక్కడ సమాచారం మేరకు మిర్యాలగూడ లో సోదాలు చేస్తూన్నట్లు తెలుస్తుంది.

'పొట్టి శ్రీరాములు త్యాగం ఆదర్శనీయం'

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు అన్నారు.శుక్రవారం ఆయన వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పాత మండల పరిషత్ కార్యాలయం, ప్రధాన రహదారిపై ఉన్న శ్రీరాములు విగ్రహాలకు ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి.సత్తిబాబు, గరిణే. కోటేశ్వరరావు, గరిణేశ్రీధర్, ఒరుగంటిప్రభాకర్, రాయపూడి. వెంకటనారాయణ, తెల్లాకులవెంకటేశ్వర్లు, పందిరిసత్యనారాయణ, యాదసుధాకర్, పబ్బాగీత, హుస్సేన్‌రావు, బండారు శ్రీను, సాయి చల్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల: మునగాల ఆర్యవైశ్యసంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకటగురుమూర్తి, వాసవి క్లబ్



అధ్యక్ష కార్యదర్శులు కాపర్తి మణికంఠకుమార్, చక్కాకిశోర్, ఆర్యవైశ్యపెద్దలు నల్లపాటి శ్రీనివాస్, పీవీడీ ప్రసాద్, వాసాశ్రీనివాస్, చిల్లంచర్ల శ్రీనివాస్, కందిబండమంగేష్, గన్నవరపువెంకన్న, బోనాల వెంకటప్పయ్య పాల్గొన్నారు.

ఈకేవైసీ కోసం ఆందోళన వద్దు

నవతెలంగాణ-అర్వపల్లి

గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ కోసం ఆందోళన చెంది, గుంపులు గుంపులుగా ఏజెన్సీ వద్దకు రావాల్సిన అవసరం లేదని హరికృష్ణ ఇండేన్‌గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ బొమ్మిడి రాంమూర్తి శుక్రవారం అర్వపల్లిలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్న రూ.500కే సిలిండర్ పథకానికి ఈకేవైసీ కి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.ఈ పథకానికి సంబంధించి విధివిధానాలు తమకు అందలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ చమురు మార్కెటింగ్ కంపెనీలు వినియోగదారుల ఇంటి వద్దకే వెళ్లి వీలైనంత త్వరగా ఈకేవైసీ పూర్తి చేయాలని సూచించాయన్నారు. వినియోగదారులు మీ వద్దకు వచ్చిన మా ఏజెన్సీ డెలివరీ బాయ్ వద్ద కూడా ఈకేవైసీ చేసుకోవచ్చని సూచించారు. ఇండేన్ గ్యాస్ వినియోగదారులు వ్యక్తిగతంగా ఇండేన్ ఒన్ యాప్ డౌన్లోడ్ చేసుకుని, డెలివరీ బాయ్ యాప్ ద్వారా డెలివరీ బాయ్ వద్ద, గ్యాస్ ఏజెన్సీ వద్ద ఐరిష్, వేలి ముద్ర ప్రామాణీకరణ ద్వారా కూడా ఈకేవైసీ చేసుకోవచ్చని తెలిపారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని పరిశుద్ధ ఆంధ్రయ్య దేవాలయంలో శుక్రవారం సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెవరెండ్ రత్నాకర్, రెంటాల కరుణకుమార్, అక్కులు, సోమయ్య, అబ్రహం, షీలా, శకుంతల, పద్మ, సౌందర్య, సోమలక్ష్మీ, నాగమ్మ, వెంకటమ్మ, మేరీ, శోభ, ఏసుమణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన గురువారం రాత్రి పట్టణంలోని పానగల్ చెరువు సమీపంలో చోటు చేసుకుంది. టూ టౌన్ ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల గ్రామానికి చెందిన సంగని ఉమేష్ 28 ఓజో అగ్రి కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో నలగొండ, సూర్యాపేట జిల్లాల ఏరియా సేల్స్ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తను పనిచేసే కంపెనీ పని నిమిత్తం గురువారం రాత్రి నల్గొండ నుండి సూర్యాపేటకు వెళ్లే క్రమంలో పానగల్ చెరువు కట్ట సమీపంలో ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుకనుంచి అతని కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఉమేష్ తలకు ఇతర చోట్ల తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న టూటౌన్ పోలీసులు ఉమేష్‌ని 108 అంబులెన్స్‌లో నల్గొండ గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించేసరికి అప్పటికే మృతి చెందాడు. మృతుని తండ్రి సంఘని మహేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రాబోయే కాలంలో
నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే కాలంలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తామనీ, తమ పార్టీ ఆ బాధ్యతను నిర్వర్తిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గానికి శుభాకాంక్షలు చెప్పారు. ఈనెల 12,13,14 తేదీల్లో మూడురోజులపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గం, రాష్ట్ర కమిటీ సమావేశాలను హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అధ్యక్షతన నిర్వహించారు.

కేంద్ర పరిశీలకులుగా ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, ఎ విజయరాఘవన్ హాజరయ్యారు. శుక్రవారం తనను కలిసిన విలేకర్లతో తమ్మినేని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు, పార్టీ అనుసరించిన ఎత్తుగడలు, ఫలితాలపై సమీక్షించామని చెప్పారు. తమ ఎత్తుగడలు సంతృప్తికరంగానే ఉన్నాయని అన్నారు. పోటీచేసిన 19 స్థానాల్లో గెలుస్తామని భావించకపోయినా ఓట్లు తక్కువ రావడం ప్రధాన లోపంగా పార్టీ గుర్తించిందని వివరించారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటు నిర్ణయం కాలయాపన కావడం, చివరి నిమిషంలో పొత్తు సాధ్యం కాదని తేలాక ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చిందని చెప్పారు. సన్నద్ధం కావడానికి సమయం సరిపోని పరిస్థితి ఏర్పడిందని వివరించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నాయని వివరించారు. బీఆర్‌ఎస్ మీద కోపం ఉన్న వారు కాంగ్రెస్‌కు, కాంగ్రెస్ మీద వ్యతిరేకత ఉన్న వారు బీఆర్‌ఎస్‌కు ఓటేశారని చెప్పారు. సీపీఐ(ఎం) పట్ల అభిమానం ఉన్న వారు కూడా తమకు ఓటేయలేదని అన్నారు. సీపీఐ(ఎం) కుటుంబాలే ఓటేశాయి తప్ప సంప్రదాయంగా వేసే అభిమానులు ఈసారి ఓటేయలేదని వివరించారు. పార్టీ కమిటీలు, శాఖల్లోనూ గణనీయంగా లోపాలు జరిగాయని అన్నారు. ఈ లోపాలను సమీక్షించుకుని భవిష్యత్తులో పార్టీని పటిష్టం చేయడానికి అవసరమైన నిర్ణయాలు చేశామని చెప్పారు.

2 గ్యారంటీలను అమలు చేయడం శుభపరిణామం

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి వారంలోనే రెండు గ్యారంటీలను అమలు చేయడం శుభపరిణామమని తమ్మినేని చెప్పారు. వివిధ శాఖలపై సమీక్షలు, లోపాలను గుర్తించడం, వాటిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించడం సానుకూల సంకేతమని అన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి చేసిన వాగ్దానాలను అమలు జరపాలని కోరారు. ప్రజాస్వామికంగా పాలన అందించాలని సూచించారు. అలా జరుగుతుందని ఆశిస్తున్నామని చెప్పారు.

కేసీఆర్ గాయపడడం బాధాకరం

ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గాయం కావడం, తుంటి ఎముక విరగడం, ఆస్పత్రిలో చేరడం, ఆపరేషన్ జరగడం బాధాకరమని తమ్మినేని అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

ఇటీవల సంభవించిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారని తమ్మినేని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగాన్ని ఆదుకునే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని కోరారు. వాయిదా పడిన పోటీ పరీక్షలను నిర్వహించాలని సూచించారు.

నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టిసారించాలని కోరారు. వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, గ్రామీణ పేదల విషయంలో కాంగ్రెస్ వాగ్దానాలను అమలు చేయాలని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పట్టాలను పంపిణీ చేయాలని అన్నారు.

ప్రజలకు కృతజ్ఞతలు

ఈ ఎన్నికల్లో పార్టీ కోసం రాష్ట్రవ్యాప్తంగా పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తమ్మినేని ధన్యవాదాలు చెప్పారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్న ఈ తరుణంలోనూ పార్టీని ఆదరించి ఓటేసిన ప్రజలకు కృతజ్ఞతలు ప్రకటించారు.

బీఆర్ఎస్‌ను ఓడించాలనుకున్న ప్రజలు

రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామనీ, వివిధ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దామని చెప్తూ బీఆర్‌ఎస్ ప్రజల్లోకి వెళ్లిందని తమ్మినేని అన్నారు. అయితే అభివృద్ధి కంటే ఈ పదేండ్ల కాలంలో వారి అహంభావం, అప్రజాస్వామిక ధోరణులను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. ఎట్టిపరిస్థితుల్లోనూ బీఆర్‌ఎస్‌ను ఓడించాలని భావించారని అన్నారు. బీఆర్‌ఎస్‌పై వ్యతిరేకత కాంగ్రెస్‌కు దోహదపడిందన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర, రేవంత్‌రెడ్డి నాయకత్వం, కర్నాటకలో విజయం, అధిష్టానం చొరవ, కాంగ్రెస్‌లో గ్రూపులన్నీ ఏకం కావడం వంటి పరిణామాలన్నీ కాంగ్రెస్ గెలుపునకు తోడ్పడ్డాయని వివరించారు.

బీజేపీ గెలుపుపై లౌకికశక్తులు అప్రమత్తంగా ఉండాలి

మునుగోడు ఎన్నికల ముందు ప్రదర్శించిన జోరు ఆ ఫలితాల తర్వాత బీజేపీలో కనిపించలేదని తమ్మినేని అన్నారు. గత ఎన్నికలతో పోల్చితే బీజేపీకి ఓట్లు, సీట్లు రెట్టింపయ్యాయనీ, ఇది ఓ ప్రమాదకర సంకేతమని చెప్పారు. రాష్ట్రంలో మతోన్మాద శక్తులు బలపడడానికి ఇది సంకేతంగా ఉందన్నారు. లౌకికశక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే కాలంలో తమ పార్టీ ఆ దిశగా చొరవ చూపుతుందని అన్నారు.

సెంట్రమ్ మల్టీవిటమిన్, ప్రొటీన్ పౌడర్‌ల అంబాసిడర్‌గా నటీ కాజల్ అగర్వాల్

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రపంచంలోనే నంబర్ 1 మల్టీవిటమిన్ బ్రాండ్ చసెంట్రమ్, భారతదేశంలో తన కొత్త శ్రేణి మల్టీ విటమిన్ మరియు ప్రొటీన్‌ల శ్రేణిని విడుదల చేసేందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నటి, ఎంటర్‌ప్రెన్యూర్ కాజల్ అగర్వాల్‌ను ప్రకటించింది. పలువురు భారతీయులకు వారి మొత్తం పోషకాహార అవసరాల గురించి తెలియకపోవచ్చు. నిజానికి, 10 మంది భారతీయులలో 8 మంది మల్టీవిటమిన్ లోపంతో సమస్యలు ఎదుర్కొంటూ ఉండేందుకు అవకాశం ఉందిలి. కాజల్‌తో కలిసి సెంట్రమ్ క్యాంపెయిన్ సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను, పోషకాహార అంతరాలను భర్తీ చేసేందుకు ఆహారంతో పాటు మల్టీవిటమిన్‌లను చేర్చడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది సెంట్రమ్ మద్దతుతో కాజల్ తన బహుళ పాత్రలను అంతరాయం లేకుండా నిర్వహించడాన్ని హైలైట్ చేస్తుంది.

రాష్ట్రంలో 40,000 మంది విద్యార్థులకు విస్తరించిన అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్

నవతెలంగాణ - హైదరాబాద్

తెలంగాణలో తమ "అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్" కార్యక్రమాన్ని విస్తరిస్తున్నట్లు ప్రకటించింది, ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్ భాగస్వామ్యంతో 31 జిల్లాల్లోని 120 ప్రభుత్వ పాఠశాలలకు ఈ కార్యక్రమం తీసుకువస్తుంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం 40,000 మంది పాఠశాల పిల్లలను చేరుకోవడం, డిజిటల్ యుగంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో వారికి సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

కార్యక్రమం రెండు ప్రధాన అంశాలపై దృష్టి పెడుతుంది: ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా జ్ఞానాన్ని బలోపేతం చేయడం: వ్యక్తిగతీకరించిన అభ్యాస వేదిక, మైండ్‌స్పార్క్ ద్వారా, ఐదు నుండి తొమ్మిది తరగతుల విద్యార్థులు గణితం మరియు భాషలలో అభ్యాస అంతరాలను తగ్గించడానికి తగిన సూచనలను అందుకుంటారు.

కంప్యూటర్ సైన్స్ కాన్సెప్ట్‌లను పరిచయం చేయడం: code.org నుండి ఎంగేజింగ్ వర్క్‌బుక్‌లు మరియు ఇంటరాక్టివ్ అవర్ ఆఫ్ కోడ్ కార్యకలాపాలు విద్యార్థులకు సీక్వెన్సింగ్, లూప్‌లు మరియు ఎన్‌కోడింగ్ వంటి అవసరమైన కోడింగ్ కాన్సెప్ట్‌లను పరిచయం చేస్తాయి.

పొన్నంకు వృత్తిసంఘాల శుభాకాంక్షలు..



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు చేతి వృత్తి సంఘాల సమన్వయ కమిటీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవీ రమణ, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యం కృష్ణస్వామి, క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లేశం, విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాళ్లబండి కుమారస్వామి, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిలు తదితరులు మంత్రిని కలిశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో వృత్తి దారులకిచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

పౌరసరఫరాలపై మంత్రి సమీక్ష



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

త్వరలో మహాలక్ష్మి పథకం కింద రూ.500కు వంట గ్యాస్ సిలెండర్ ఇచ్చే అంశంపై ఉన్నతాధికారులతో పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. శుక్రవారం సచివాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, పౌరసరఫరాల కమిషనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరణ, రేషన్ లబ్దిదారులకు నాణ్యమైన బియ్యం సరఫరా తదితర అంశాలపై చర్చించారు.

1,800 నర్సింగ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

- మంత్రి దామోదర తొలి సంతకం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,800 నర్సింగ్ పోస్టులను భర్తీ చేసేందుకు వీలుగా వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంబంధిత ఫైలుపైతొలి సంతకం చేశారు. ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖలో 7 వేలకు పైగా ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశలలో ఉన్న సంగతి తెలిసిందే..గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చెయ్యాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు నియామక ప్రక్రియను చేపట్టిన సంగతి విదితమే.ఇందులో భాగంగా 5,204 మంది స్టాఫ్ నర్సుల నియామకానికి ఉద్యోగ ప్రకటన వెలువడింది. సుమారు 40 వేల మందికిపైగా దరఖాస్తు చేసుకోగా, రాత పరీక్ష నిర్వహించి 'కీ'ని కూడా విడుదల చేసింది. ఆ నియామకాలను వెంటనే చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.





ఆత్మహత్యకు అనుమతించండి

సహచరుల లైంగిక వేధింపులతో జీవితంపై విరక్తి : మహిళా జడ్జి లేఖ

- స్పందించిన సుప్రీం, నివేదిక కోసం ఆదేశాలు జారీ



న్యూఢిల్లీ : తన ఆత్మహత్యకు అనుమతి నివ్వాలంటూ ఉత్తరప్రదేశ్‌లోని ఒక మహిళా న్యాయమూర్తి రాసిన బహిరంగ లేఖపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ శుక్రవారం స్పందించారు. మహిళా జడ్జి చేసిన ఫిర్యాదులపై నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ అతుల్ ఎం. కుర్హేకర్ అలహాబాద్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు లేఖ రాస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బహిరంగ లేఖను హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు సెక్రటరీ జనరల్ పేర్కొన్నారు. "నా జీవితాన్ని గౌరవప్రదంగా ముగించుకోవడానికి నన్ను అనుమతించండి. నా జీవితాన్ని అంతం చేసుకోనివ్వండి " అని బందాకు చెందిన ఓ మహిళా న్యాయమూర్తి చీఫ్ జస్టిస్‌కు రాసిన బహిరంగ లేఖ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. బారాబంకిలో పనిచేస్తున్న సమయంలో జిల్లా జడ్జి అతని సహచరులు తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె పేర్కొన్నారు. " నేను చాలా తీవ్రంగా లైంగిక వేధింపులకు గురయ్యాను. నన్ను పురుగుకంటే హీనంగా చూస్తున్నారు. గౌరవప్రదంగా నా జీవితాన్ని అంతం చేసుకునేందుకు అనుమతించండి " అని ఆ లేఖలో ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడాది జులైలో తాను హైకోర్టు అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేశానని, విచారణకు ఆదేశించారని అయితే ఆ విచారణ ఓ "ప్రహసనం, బూటకం" అని పేర్కొన్నారు. సాక్షులు జిల్లా జడ్జికి సబార్డినేట్‌లని, తమ యజమానికి వ్యతిరేకంగా వారు సాక్ష్యమిస్తారని కమిటీ ఎలా భావించిందో, నా అవగాహనకు కూడా అందడం లేదు " అని పేర్కొన్నారు. విచారణ సక్రమంగా జరిగేలా దర్యాప్తు పూర్తయ్యేంతవరకు అతనిని బదిలీ చేయాలని సుప్రీంకోర్టును కోరానని, అయితే కేవలం ఎనిమిది సెకన్ల వ్యవధిలోనే తన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించిందని తెలిపారు. ఇక తనకు జీవించాలనే కోరిక లేదని, గత ఏడాదిన్నర కాలంగా తనను నడిరోడ్డుపై పడేశారని, ప్రాణం లేని, నిర్జీవమైన ఈ శరీరాన్ని ఇలా మోయడం వల్ల ప్రయోజనం లేదని, తన జీవితానికి ఎలాంటి లక్ష్యం లేదని రెండు పేజీల సుదీర్ఘ లేఖలో ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

తక్షణ చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ

లైంగిక వేధింపులకు పాల్పడు తున్నారంటూ బాధితులురాలు ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే చర్య తీసుకోవాలని, దోషులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ కోరింది. న్యాయ వ్యవస్థలతో సహా అన్ని వ్యవస్థల్లోనూ పిఓఎస్‌హెచ్ చట్టాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎఐసిసిడబ్ల్యుడబ్ల్యు కన్వీనర్ ఎ.ఆర్.సింధూ ఒక ప్రకటనలో కోరారు. ఉన్నత స్థాయిలో వున్న మహిళా న్యాయమూర్తిపైనే ఇటువంటి వేధింపులు జరగడం పట్ల సీఐటీయూ, మహిళా సబ్ కమిటీ, అఖిల భారత వర్కింగ్ వుమెన్ సమన్వయ కమిటీ ఆవేదన వ్యక్తం చేశాయి. లైంగిక వేధింపులతో కలిసి జీవించడమెలాగో భారతదేశంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులకు తెలియచేయాలనుకుంటున్నట్టు ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. అసంఘటిత రంగంలో పని ప్రదేశాల్లో పిఓఎస్‌హెచ్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేస్తూనే వుందని గుర్తు చేశారు. ఈ కేసులో దర్యాప్తుకు చీఫ్ జస్టిస్ ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

నేరుగా వేతనాలివ్వాలి

మంత్రి తుమ్మలకు వినతి

తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీల సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డులకు సంబంధించి ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, మార్కెట్ కమిటీల ద్వారా నేరుగా వేతనాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీల సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్(సీఐటీయూ) నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తుమ్మల నాగేశ్వరరావుకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు.దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి యాటల సోమన్న ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో సుమారు 182 వ్యవసాయ మార్కెట్ యార్డులు, చెక్‌పోస్టుల్లో సుమారు 1,200 సెక్యూరిటీ గార్డులు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో పని చేస్తున్నారని తెలిపారు. మార్కెట్ యార్డుల్లో రైతుల సరుకులను రక్షించడం, చెక్‌పోస్టుల్లో వ్యవసాయ, దినుసుల రవాణా వాహనాలను ఆపి తనిఖీ చేసి స్వయంగా ఆన్‌లైన్ ద్వారా రశీదు జారీ చేసి, మార్కెట్ ఫీజు వసూలు చేసి బ్యాంకుల్లో జమ చేయడంతో పాటు ఆదాయం పెంచడంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వారు పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, నేరుగా మార్కెట్ కమిటీల నుంచే వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రికి వారు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సారిక రాము, ఉపాధ్యక్షులు జి, లక్ష్మణ్, బలీ సదయ్య, ముస్తాక్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శులు ఎస్. రమేష్, వై. రామాంజయ్య, బి. మహేందర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్, లక్ష్మయ్య, జె. పాండురంగారావు, కె. దీక్షిత్ పాల్గొన్నారు.

100+ హెచ్‌డీ ఛానెల్‌లను ప్రారంభించిన మొదటి ప్లాట్‌ఫారమ్ టాటా ప్లే

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలో అతిపెద్ద కంటెంట్ పంపిణీ ప్లాట్‌ఫారమ్ టాటా ప్లే, ఇప్పుడు 100ం హెచ్‌డి ఛానెళ్లను ప్రసారం చేస్తున్న మొదటి డిటిహెచ్ కంపెనీగా అవతరించి, మరో మైలురాయిని చేరుకుంది. దేశంలో మొట్టమొదటి డిమాండ్-ఆధారిత ఉపగ్రహం జీఎస్ఏటీ-24 సేవలు అందుబాటులోకి వచ్చిన అనంతరం, టాటా ప్లేకు దేశంలో అతిపెద్ద స్యాటిలైట్ బ్యాండ్‌విడ్త్ లభించింది. తాము కొత్తగా చేరుకున్న మైలురాయి గురించి టాటా ప్లే మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ హరిత్ నాగ్‌పాల్ మాట్లాడుతూ, "ఎప్పటికప్పుడు వృద్ధి చెందుతున్న మా చందాదారుల ఇన్ఫోటైన్‌మెంట్ అవసరాలకు అనుగుణంగా అత్యుత్తమ నాణ్యతతో కూడిన పిక్చర్, శబ్దంతో అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. మా వీక్షకుల కోసం బ్రాడ్‌కాస్టర్‌లు హెచ్‌డీలో మరిన్ని ఛానెళ్లను అందుబాటులోకి తీసుకురావాలని మేము కోరుతున్నాము" అని తెలిపారు.

ఇనార్బిట్ మాల్ క్రిస్మస్ వేడుకలకు సిద్ధం

నవతెలంగాణ - హైదరాబాద్



ఈ సంవత్సరంలో చాలా కాలంగా ఎదురుచూస్తున్న సీజన్‌ను వేడుకగా జరుపుకోవడానికి సైబరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌కి వెళ్లడానికి సిద్ధంగా ఉండండి. క్లిష్టంగా రూపొందించబడిన మాల్ డెకర్ ఇన్‌స్టా-విలువైన క్షణాల కోసం పరిపూర్ణమైన అనేక ఫోటో-ఆప్‌లను అందిస్తుంది. క్రిస్మస్ చెట్టు చుట్టూ వినూత్నమైన చిట్టడవి లాంటి ఇన్‌స్టాలేషన్ అద్భుతానికి తక్కువ ఏమీ లేదు. అందమైన రెయిన్‌డీర్‌లు, నట్‌క్రాకర్‌లతో అలంకరించబడిన సొరంగంలోకి ప్రవేశించి క్రిస్మస్ మాయాజాలాన్ని అనుభవించవచ్చు. సందర్శకుల కోసం ప్రత్యేకంగా నిర్వహించబడిన వర్క్‌షాప్‌లు, కార్యకలాపాల ఉత్తేజకరమైన లైనప్ కూడా ఉంది. డిసెంబర్ 16, 17 తేదీల్లో, సందర్శకులు క్యారికేచర్, మాగ్నెట్-మేకింగ్ వర్క్‌షాప్‌లు, మరిన్నింటిలో పాల్గొనవచ్చు.

బడ్జెట్ సెగ్మెంట్లో ఐటెల్ ఏ05 లాంచ్

నవతెలంగాణ - హైదరాబాద్



భారత్‌కు చెందిన ప్రము ఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్టెల్ తన తాజా స్మార్ట్‌ఫోన్, ఐటెల్ ఏ05ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఆకర్షణీయంగా రూ 6,099 ధరతో ఏ05 ఎస్ పెద్ద 6.6-అంగుళాల హెచ్‌ం డ్రాప్ డిస్ప్లే, 4000 మెగాహెడ్జెస్ బ్యాటరీ, 8 ఎంపి ఏఐ కెమెరాలు మరియు మరిన్ని ఫీచర్లతో పంచ్ను ప్యాక్ చేస్తుంది. ఏ05 ఎస్ క్రిస్టల్ బ్లూ, గ్లోరియస్ ఆరెంజ్, మేడో గ్రీన్, నెబ్యులా బ్లాక్. నాలుగు అందమైన రంగు ఎంపికలలో స్లిమ్ బాడీని కలిగి ఉంది కాలింగ్, వెబ్ బ్రౌజింగ్, వీడియో చూడటం, సాధారణ గేమింగ్ మరియు మరిన్ని రోజువారీ పనుల కోసం సున్నితమైన పనితీరును అందిస్తుంది. ఇది శక్తి వినియోగదారుల కోసం ఉదారంగా 4000 మెగాహెడ్జెస్ బ్యాటరీని ప్యాక్ చేస్తుంది, అయితే ఇది ఉదారంగా 64 జిబి ర్యాం అత్యంత తీవ్రమైన మీడియా ఔత్సాహికులను ఎనేబుల్ చేస్తుంది. లాంచ్లో ఐటెల్ ఇండియా సీఈఓ అరిజీత్ తలపాత్ర మాట్లాడుతూ, శైలి, రోజువారీ వినియోగం యొక్క ఖచ్చితమైన సమ్మేళనాన్ని అందించే కొత్త 05 లను విడుదల చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము. డిజిటల్ ఇండియా కార్యక్రమాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు మా ప్రయత్నాలకు ఏ05 పరాకాష్ఠ. బెస్ట్-ఇన్-క్లాస్ డిస్ప్లే బ్యాటరీ, కెమెరాలు, నాలుగు ఆకర్షణీయమైన రంగులలో అత్యాధునిక డిజైన్తో ప్యాక్ చేయబడిన ఏ05 ఎస్ సరసమైన ఇంకా ఫీచర్-లోడ్ చేయబడిన పరికరం కోసం వెతుకుతున్న వినియోగదారులను ఆకట్టుకుంటుంది అని అన్నారు.

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ దుర్మరణం

చెరుకువాడలో రోడ్డు ప్రమాదం

- తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మతి
- ఏపీ రాష్ట్ర క్యాబినెట్, చంద్రబాబు, సీపీఐ(ఎం) సంతాపం



భీమవరం: ప్రజా ఉద్యమాల ముద్దుబిడ్డ ఉభయ గోదావరి జిల్లాల పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ తుది శ్వాస విడిచారు. ఉండి మండలం చెరుకు వాడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందారు. ఏలూరు జిల్లా నుంచి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం బయలుదేరిన ఎమ్మెల్సీ సాబ్జీ ఆకివీడులో నాలుగు రోజుల నుంచి జరుగు తున్న అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపి భీమవరం వస్తుండగా చెరుకువాడ వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో కారు నుజ్జు నుజ్జు అయింది. వ్యాగన్ ఆర్ కార్లో ఎదుర సీట్లో కూర్చున్న సాబ్జీకి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. అక్కడి నుంచి పోలీస్ వాహనంలో భీమవరం ప్రభుత్వాసు పత్రికి తరలించారు. ప్రజానీకం సందర్శనార్థం సాబ్జీ మృత దేహాన్ని భీమవరం ఆస్పత్రిలో ఉంచారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఛైర్మన్ రాజు, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ రవి ప్రకాష్, జిల్లా జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, భీమవరం ఆర్డీవో శ్రీనివాసులు రాజు సాబ్జీకి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బి బలరం, యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి గోపి మూర్తి, సీఐటీయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జెఎన్వి గోపాలన్, కే రాజా రామ్మోహన్ రాయ్, యుటిఎఫ్ నేతలు, కార్మిక వర్గం అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, కార్మికులు ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాస్వామ్య శక్తులకు బాధాకరమైన అంశం : పీడీఎఫ్ ఎమ్మెల్సీలు

పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి పట్ల పీడీఎఫ్ ఏపీ ఎమ్మెల్సీల తరఫున కేఎస్ లక్ష్మణ్ రావు, ఐ వెంకటేశ్వరరావు సంతాప ప్రకటించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఉపాధ్యాయుడుగా ఉద్యమ నాయకుడిగా పనిచేస్తూ సాబ్జి యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా అనేక ఉద్యమాలలో భాగస్వామి అయ్యారని తెలిపారు. 2021 మార్చిలో తూర్పు గోదావరి పశ్చిమగోదావరి ఉపాధ్యాయ నియోజక వర్గం నుండి శాసనమండలికి జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించారని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు : పీడీఎఫ్ మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ

ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతికి పీడీఎఫ్ మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ సంతాపం ప్రకటించారు. సాబ్జి మృతి యూటీఎఫ్ ఉద్యమానికి, ఉపాధ్యాయుల ఉద్యమానికి తీరని లోటని తెలిపారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, యూటీఎఫ్ మాజీ అధ్యక్షుడు షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మరణం ఉపాధ్యాయ ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ దిగ్భ్రాంతి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, యూటీఎఫ్ మాజీ అధ్యక్షుడు షేక్ సాబ్జీ శుక్రవారం మధ్యాహ్నం పశ్చిమ గోదావరి జిల్లా ఉండి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. చురుకైన నాయకుడు, సమరశీల ఉద్యమకారుడు సాబ్జీ మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

ప్రజాఉద్యమాలకు తీరని లోటు : బి వెంకట్

ఉపాధ్యాయ ఉద్యమ నేత, యూటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి సభ్యులు షేక్ సాబ్జీ మరణం కలచి వేసిందని ఏఐఏడబ్ల్యూయూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. సుదీర్ఘకాలంగా ఆయనతో పరిచయాలు ఉన్నాయనీ, ఆయన అకాల మరణం వారి కుటుంబంతో పాటు ప్రజా ఉద్యమాలకు, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌కు తీరనిలోటన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలు అనేకం ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు, యూటీఎఫ్ రాష్ట్ర కమిటీకి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మాకు ఛాంబర్స్ కేటాయించండి

- స్పీకర్ జి.ప్రసాద్ కుమార్‌కు బీజేపీ ఎమ్మెల్యేల వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ లాబీలో, బయట కూడా తమకు ఛాంబర్ కేటాయించాలని బీజేపీ ఎమ్మెల్యేలు స్పీకర్‌ను కోరారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వారి వినతి మేరకు పలు గదులను వారిని పరిశీలించాల్సిందిగా సూచనలు చేసినట్టు తెలిసింది. గతంలో బీజేపీ ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా గది కేటాయించలేదు. అసెంబ్లీ నియమ, నిబంధనల ప్రకారం ఒక పార్టీ నుంచి కనీసం ఐదుగురు సభ్యులుంటేనే గది కేటాయిస్తారనే నిబంధన ఉండటంతో గతంలో వారికి గది కేటాయించలేదు. ఇప్పుడు బీజేపీ నుంచి 8 మంది ఎమ్మెల్యేలున్న నేపథ్యంలో వారికి లాబీతో పాటు బయట కూడా బీజేపీ ఎల్పీ ఛాంబర్ కేటాయించనున్నారు.

బీజేపీలో కుంపట్లు

- బండి సంజయ్‌కి వ్యతిరేకంగా సీనియర్ల తిరుగుబావుటా
- నేడు సంజయ్ ఆధ్వర్యంలో పార్లమెంట్‌స్థాయి నాయకుల సమావేశం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీలో కుంపట్లు కొనసాగుతున్నాయి.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలువురు సీనియర్లు బండి సంజయ్‌పై తిరుగుబావుటా ఎగరవేశారు. సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఒంటెద్దు పోకడతో పార్టీని 'బండి' బలహీనపరిచారంటూ రెండ్రోజుల కిందట సమావేశమై సంజయ్ పట్ల వ్యతిరేకగళం విప్పారు. దీనికితోడు పార్టీలో వ్యక్తిపూజ ఎక్కువైందని, బీజేపీలో అందరూ సమానమేనంటూ సంజయ్‌నుద్దేశించి ఇటీవల దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు చేసిన వ్యాఖ్యలూ వైరల్‌గా మారాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న సీనియర్లంతా అసెంబ్లీ ఎన్నికల్లో సంజయ్ ఓటమి తరువాత మళ్లీ ఒక్కటై వచ్చే ఎంపీ ఎన్నికల్లో ఆయనకు అవకాశం ఇవ్వొద్దంటూ తీర్మానించి, ఆ పార్టీ అధిష్టానానికి పంపేందుకు సిద్ధమయ్యారు. ఇదే సమయంలో నేడు కరీంనగర్ పార్లమెంట్ స్థాయి శ్రేణులతో సంజయ్ సమావేశం ఏర్పాటు చేయడం ఆ పార్టీలో కలకలం రేపుతోంది.